# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలి



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 4, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు

# అందరి చూపు..
# మున్సిపల్ చైర్మన్ గిరిపైనే..




**25కోట్లు ఖర్చు చేస్తా.. చైర్మన్‌గా నా పేరు వెల్లడించండి..? ఓ వ్యాపారి మొర..**

**మూడు రాజకీయ పార్టీలకు.. ప్రత్యామ్నాయంగా అసంతృప్తి పరులు నాలుగోవ కూటమి ఏర్పాటుకు సన్నాహాలు..?**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉద్యమాల పురటిగడ్డ.. తెలంగాణ గడ్డలో అన్ని ఉద్యమాలకు నాటి నుండి నేటి వరకు పురుడుపూసుకున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యాపార కేంద్రంలో, అన్ని రాజకీయ పార్టీలు అధికార పీఠాన్ని దక్కించుకోవడంలో ఎప్పుడు, నువ్వా..? నేనా..? అనే విధంగా ప్రజాస్వామ్యరీతిలో రాజకీయంగా పావులు కదుపుతుంటారు. ఈ హుజురాబాద్ నియోజకవర్గ గడ్డపై ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని, నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు గెలుపొందిన నేతలంతా రాష్ట్ర రాజకీయాలను శాసించిన వారే. అదే దారిలో ఇప్పుడు కొద్దిరోజుల్లో మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల్లో వ్యాపార కేంద్రాలైన జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల చైర్మన్‌గిరులపై అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు ఇప్పటికే చాణిక్యుని రాజనీతిని పునికి పుచ్చుకున్నట్లుగా లోలోపల పావులు కదుపుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో శాసనసభ్యునిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికలలో తమదైన శైలిలో ముందుకు సాగి, విజయకేతనం ఎగురవేయడానికి పావులు కదుపుతుండగా, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పాడి కౌశిక్‌రెడ్డి ఇటీవల రెండు..




2లో..

## పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర
# చాలా కీలకం




జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సాయుధ బలగాల డీ మొబిలైజేషన్ పరేడ్ 16లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ రిజర్వ్ పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈరోజు జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహ రించారు.

## పల్లె దవాఖానకు
# మోక్షం ఎప్పుడు?



2లో..

**పేద ప్రజలకు ఉచిత వైద్యం అందే దెన్నడు...? ప్రారంభించారు వదిలేశారు...!**

**రామగిరి ప్రభాతవార్త :** మండలంలోని ముస్త్యాల గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి పల్లె దవాఖాన ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా వైద్య సేవలకు మాత్రం నోచుకోవడం లేదు. సుమారు 20 లక్షలు వెచ్చించి నిర్మించిన పల్లె దవాఖాన 2023 లో అప్పటి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా ప్రారంభించబడింది. సుందిళ్ల,గడ్డంపల్లి, నర్సింహులపల్లి, ముస్త్యాలతో కలిపి నాలుగు గ్రామాలకు సంబంధించి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన వైద్య సేవలకు మాత్రం నోచుకోవడం లేదు.

# అందరి చూపు.. మున్సిపల్ చైర్మన్‌గిరిపైనే..

మొదటి పేజీ తరువాయి..

మున్సిపాలిటీల పదవికాలం ముగిసిన సమయంలో, వారందరిని సన్మానిస్తు మిమ్ములందరిని మళ్లీ తిరిగి గెలిపించుకునే బాధ్యత నాది అని చెప్పడంతో, పాతవారిలో ఆశలు చిగురించగా, ఆ పార్టీనే పట్టుకుని ఇంత కాలంగా ఎదురుచూస్తున్న మిగతా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులలోని ఆశావాహులు డోలయమానంలా ఊగిసలాడుతున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమదైన రాజకీయ శైలిలో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్లు వారి వారి రాజకీయ భవిష్యత్తు కోసం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో దారులు వెతుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా, గడిచిన మూడు సంవత్సరాల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తనదైన హిందూ ధర్మం శైలిలో సబ్బండ వర్గాల ప్రజలకు చేరువై, ఇంతింతై, వటుండితై అన్నట్లుగా బలపడుతూ వస్తుండడంతో, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో చైర్మన్‌గిరి ఆశించే ఆశావాహుల సంఖ్య ఎక్కువ కావడంతో, రాజకీయంగా ఏదో సాధించాలన్న తపనతో ఉన్న పట్టణానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారి, మాజీ ప్రజాప్రతినిధి ఆరు మాసాలుగా జమ్మికుంట నుండి హైద్రాబాద్‌కు ఇప్పటికి పాతిక సార్లు వెళ్లి భారతీయ జనతా పార్టీ అధిష్ఠానంలోని పెద్దలను ఒకరిద్దరిని కలిసి, తనకున్న రాజకీయ అపార అనుభవం, ఆర్థిక బలం అన్ని పట్టణానికి చెందిన పలువురి ద్వారా వెళ్లి తన గోడంత వెళ్లబోసుకున్నాడు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్‌గా తన పేరును వెల్లడిస్తే, 30 వార్డులలో తన సొంత డబ్బు ఖర్చు పెట్టి 20మందిని గెలిపించుకుంటానని ఆ బిజెపి నేత విన్నవించుకున్నట్లు విశ్వసనీయంగా ప్రభాతవార్తకు తెలియవచ్చింది. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన కులగణనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 46.25 శాతం బిసిలే ఉండడం, అందులోను జమ్మికుంటలో బిసిలే అధిక సంఖ్యాకులు ఉండడంతో బిసి జనరల్ అయితే బిజెపి చైర్మన్ అభ్యర్థిగా, ప్రత్యేక్షంగా చైర్మన్ గిరికి ఎన్నికైన, పరోక్షంగా (కౌన్సిలర్గతో) ఎన్నికైన తాను పోటీలో ఉంటానని బిసి మహిళ రిజర్వేషన్ అయితే తన భార్యను చైర్మన్‌గిరి పోటీలో ఉంచుతానని, మున్సిపాలిటీ 30వార్డుల ఖర్చు తానే బరిస్తానని ఆ వ్యాపారి హైద్రాబాద్‌లో బిజెపి పార్టీ పెద్దలకు వివరించినట్లు జమ్మికుంట పట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇప్పటికే 20-30 సంవత్సరాలుగా ఎబివిపి విద్యార్థి సంఘాలలో మొదలుకుని, భారతీయ జనతా పార్టీ దాని అనుబంధ సంఘాలలో వ్యయ ప్రయాసాలకు ఒర్చుకుంటూ, పార్టీ బలోపేతం కోసం పనిచేసిన బిజెపి ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నారాజు పడుతున్నారు. జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కుమ్ములాటలో భారతీయ జనతా పార్టీ కొంత మేర ఈ పార్టీలకు పలు వార్డులలో గట్టి పోటీనిస్తూ, బిజెపి శ్రేణులు ముందుకు సాగుతున్నారు. దీనితో జమ్మికుంట మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇప్పటికే బిసి రిజర్వేషన్ అయితే ముగ్గురు అభ్యర్థులు చైర్మన్ గిరికి పోటీ పడుతుండగా, అదే బిఆర్ఎస్ పార్టీలో ఇద్దరు పాత నాయకులు, మరో ఇద్దరు కొత్త నేతలు చైర్మన్‌గిరికి పోటీ పడుతుండగా, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మరో ఇద్దరు బిసి నేతలు చైర్మన్‌గిరికి పోటీ పడుతున్నారు. గడచిన 10 సంవత్సరాల కాలంలో స్థానిక మున్సిపాలిటీ ఎన్నికలలో అటు అధికార కాంగ్రెస్ పార్టీ నుండి, ఇటు బిఆర్ఎస్ పార్టీ నుండి, భారతీయ జనతా పార్టీలలో ఇంత కాలంగా అసంతృప్తిగా ఉన్న మూడు పార్టీలలోని నేతలు తమకు 30 వార్డులలో కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి భీఫాం దక్కని చోట్లను ఇప్పటికే గుర్తించి, మూడు పార్టీలలోని అసంతృప్తి నేతలు నాలుగోవ కూటమిగా ఏర్పడి గడిచిన 10 సంవత్సరాలలో రాజకీయంగా మున్సిపాలిటీకే మచ్చతెచ్చిన నేతలను ప్రజల్లో ఎండగడుతూ, మూడు పార్టీలకు ధీటుగా 20 వార్డులలో అభ్యర్థులను నిలపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నాలుగోవ కూటమికి పట్టణంలోని పలువురు సంపన్నుల నుండి చందాలు పోగు చేసి, వారు కొంత కొంత ఆర్థికంగా బలోపేతం అవుతూ, అయిదు స్థానాలైన కైవసం చేసుకోవాలని రాజకీయంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఐదు స్థానాలు నాలుగోవ కూటమి నుండి గెలుపొందే అభ్యర్థులే చైర్మన్‌గిరికి ప్రాణవాయువుగా ఉపయోగపడే విధంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నట్లు తెలిసింది. 2021 శాసనసభ ఉప ఎన్నికల నాటి నుండి నిన్న, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల వరకు రాజకీయంగా కౌన్సిలర్‌గిరిని అడ్డం పెట్టుకుని రాజకీయాలను ఆర్థికంగా కలుషితం చేసిన అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా నాలుగోవ కూటమి పనిచేస్తుందని, ఆ కూటమికి నాయకత్వం వహిస్తున్న ఇద్దరు సీనియర్ నాయకులు ప్రభాతవార్తతో తేల్చిచెప్పారు. దీనితో జమ్మికుంట మున్సిపాలిటీలో ఈ సారి జరుగనున్న ఎన్నికలు అది జనరల్ అయినా, రిజర్వేషన్ అయినా రసవత్తరంగా జరుగనున్నాయి. ప్రముఖ వ్యాపారికి డబ్బు ఖర్చుపెట్టే సత్తా ఉంది. పట్టణంలో ఆయన దురుసు ప్రవర్తన ప్రజలను దూరం చేస్తుంది. దీనికి తోడు ఆయనను ముందుగా ఓటర్ల కంటే భారతీయ జనతా పార్టీకి ఏళ్లతరబడి కష్టపడి పనిచేస్తున్న నాయకులు ఒప్పుకుంటారా..? తిరస్కరిస్తారా..? జర వేచి చూడాల్సిందే. ఇప్పటికే ఆ నాయకుడు ఎన్నికలలో పోటీ చేసిన ఎంతో మంది నేతలకు గతంలో కోట్లది రూపాయల పెట్టుబడి పెట్టిన చరిత్ర ఆ నేతకు ఉంది. దీనితో 30 వార్డులలో పోటీ చేసే నాయకులు ఆయన కోసం చూసే వారు లేకపోలేదు. నాలుగోవ కూటమిలో గెలిచే అభ్యర్థులు ఎవరైన గెలుపొందిన తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీకే చేయుతనిస్తామని వారు తేల్చి చెబుతున్నారు. జమ్మికుంట చైర్మన్ గిరి పీఠంపై రాజకీయ నాయకుల ఎత్తులు, జిత్తులు, పైఎత్తులు వేచి చూడాల్సిందే. 2021 ఉప ఎన్నికల ఆర్థికపరమైన లావాదేవీలు అధిక సంఖ్యాకులను రాజకీయాలలోకి రావడానికి ప్రేరిపించినట్లు మేధావి వర్గాలు బాహటంగా తేల్చిచెబుతున్నారు.

## అంగరంగ వైభవంగా సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడ లో సరస్వతీ మాత పుట్టినరోజు అయిన వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులతో పాఠశాలలోని సరస్వతి మాత ఆలయ ప్రాంగణం జాతరను తలపించింది. దాదాపుగా 80 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు పూర్వ విద్యార్థి చిరంజీవి, బూరుగడ్డ శ్రీ నందన్ ఆధ్వర్యంలో సరస్వతి మాత జ్ఞాన యజ్ఞం నిర్వహించడం జరిగింది. అలాగే విశ్రాంత సంస్కృతం మాతాజీ రమాదేవి మాతాజీ, బుడెంగారి శారదా మాతాజీ ల ద్వారా చిన్నారులకు అక్షరాభ్యాస స్వీకారం జరిగింది.

ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన విద్యావిషయక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వేడుకలను ఉద్దేశించి పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ..... దేశవ్యాప్తంగా విద్యా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని శిశుమందిరాలలో సరస్వతి మాత పుట్టినరోజు అయిన వసంత పంచమిని ఘనంగా నిర్వహిస్తారని, ఈ రోజున చిన్నారులకు అక్షరాభ్యాస సంస్కారం చేయించడం అనేది ఎంతో విశిష్టమైనదని, ప్రతి



సంవత్సరం ఈ వసంత పంచమి రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శిశు మందిర్ లో ఘనంగా నిర్వహిస్తామని, సరస్వతి శిశు మందిరాలంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరని, అలాంటి సరస్వతి శిశు మందిర్ లో సరస్వతి మాత ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు ధన్యులని తెలుపుతూ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ వేడుకల్లో చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

## వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లేశం

కమలాపూం, ప్రభాత వార్త:

రాబోయే వేసవి కాలంలో నీటి కొరతను నివారించడానికి తగినంత తాగునీటి సరఫరాను నిర్ధారించడానికి, కమలాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్ బ్లెస్ మల్లేశం, తన సిబ్బందితో పాటు, మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గుండే బాబు, మండల పరిషత్ పంచాయితీ అధికారి సిహెచ్ రవి, కమలాపూర్ గ్రామంలోని బీసీ కాలనీ, కాశీంపల్లి సహా వివిధ ప్రాంతాలను పరిశీలించారు.

సున్నితమైన పనితీరును నిర్ధారించడానికి వారు నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌లతో సహా నీటి సరఫరా వ్యవస్థలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మల్లేశం తన సిబ్బందికి మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు రాకుండా నివారించడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్శనలో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ అనిల్, ఏఈ లక్ష్మిపతి, గ్రిడ్ ఏఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## పల్లె దవాఖానకు మోక్షం ఎప్పుడు..?

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటివరకు దవాఖానలో నీటి సౌకర్యం లేక, దీనికి తోడు విద్యుత్తు సరఫరా లేకపోవడం తో వైద్య సేవలకు నోచుకోవడం లేదు. అంతేకాకుండా ఈ పల్లె దవాఖాన చుట్టూ ప్రహరీ గోడ కూడా లేని కారణంగా చీకటి పడితే చాలు మందు బాబులకు అడ్డాగా మారింది. పైగా క్వాలిటీ లేని డోర్లు బిగించి సదరు కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. 2022లో శంకుస్థాపన చేసి 2023 అక్టోబర్ లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.కానీ అధికారుల నిర్లక్ష్యంతో సామాన్య మధ్యతరగతి ప్రజల వైద్య సేవలకు నోచుకోవడం లేదు.అధికారుల అలసత్వం వల్ల ముస్త్యాల గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వ వైద్య సూది మందు నోచుకోవడం లేదు.ఎవరికైనా ఏదైనా జబ్బు వస్తే గోదావరిఖని లేదా దూర ప్రాంతాలకు వెళ్లి చూపించుకునే పరిస్థితి.పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడకపోవడంతో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందేలా కనిపించడం లేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### నిధులు రాగానే పూర్తి చేస్తాం : డిఎంహెచ్ఓ పెద్దపల్లి

ఇట్టి విషయమై డిఎంహెచ్ఓ ను వివరణ కోరగా పల్లె దవాఖానకు సంబంధించి కాంట్రాక్టర్ కు నిధులు రాని కారణంగా అట్టి దవాఖాన మా ఆధీనంలోకి ఇంకా రాలేదని అన్నారు.అంతేకాకుండా జిల్లాలో మొత్తం నాలుగు పల్లె దవాఖానాలు పూర్తి అయ్యి నిధులు రాక ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

## ప్రభుత్వం వెల్లడించిన బిసి సర్వేలో పది శాతం దూదేకుల కులస్తులు

మహమ్మద్ అంకూస్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన కుల బిసి కుల గణన సర్వే ఫలితాలను ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇరిగేషన్ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అధికారిక లెక్కలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 56 బిసి ఉంటే అందులో 10.08 శాతం బిసి ముస్లింలు ఉన్నారని అధికారిక లెక్కలు చెప్పడం జరుగుతుంది. దీని ఆధారంగా జమ్మికుంట, కొత్తపల్లిలో ఆల్ బిసి మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ బిసి దూదేకులమైన మేము రాష్ట్రంలో 10 శాతం ఉన్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కడు దరిద్రంలో బ్యాండ్ మేళాలు వాయిస్తూ, పరుపులు కుదుతూ పాత ఇనుప సామాన్ పనులు చేస్తూ, చికెన్ సెంటర్లు నిర్వహిస్తూ చాలీచాలని బ్రతుకులతో దూదేకుల కులస్తులు జీవనం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన 2.48 శాతం ముస్లింలు ఎవరైతే ఉన్నారో వీరికి మాత్రమే కార్పొరేషన్ సౌకర్యాలు అందుతున్నాయని జనాభా పరంగా మాత్రమే 10 దూదేకుల వారు కొంటుకు వస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మాత్రం వెనుకబడి పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ద్వారా ఇప్పటికీ మా బలం మా బలగం ఎంతో తెలిసిపోయిందని తెలిపారు. దీనినే ప్రభుత్వాలు గుర్తించి దృష్టిలో పెట్టుకొని దూదేకుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందే రకంగా ప్రయత్నం చేయాలని లేనియెడల ప్రభుత్వాలకు మా 10 బిసి ముస్లింలు ఎవరైతే ఉన్నారో వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ముస్లిం నాయకులు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖాదర్ లు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలి

మార్కెట్ వైస్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మార్కెట్ పరిధిలోని రైతులు పండించిన పత్తిని నాణ్యతా ప్రమాణాలతో నేరుగా మార్కెట్ కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ వైస్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ లో తమ ఉత్పత్తులను అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు. సీసీఐ వారికి అమ్ముకొనే రైతులు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, తీసుకొని వచ్చి జమ్మికుంట పరిధిలో ఉన్నా సీసీఐ కి కేటాయించిన (08) జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోవాలని తెలిపారు. రైతులకు మార్కెట్ యార్డ్ లో ఏ ధర పలికిందో మిల్లుల వద్ద కూడా అదే ధరలు ఉండేలా చూడాలని తేడా వచ్చినచో మా దృష్టికి తీసుకొని వస్తే మిల్లుల పై చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు మీరు పండించిన పత్తిని నీళ్లు చల్లకుండా తేమ శాతం తక్కువ వచ్చేలా తీసుకొని వస్తే మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ లు కార్యదర్శి మల్లేశం, మార్కెట్ సిబ్బంది, అడ్తిదారులు, ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి, దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం

## ఆలయాలకి పోటెత్తిన భక్తులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:





జగిత్యాల మండలం రూరల్ వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు జగిత్యాల సమీపంలోని నూకపెల్లి సరస్వతీ ఆలయం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో అమ్మవార్లకు భక్తులు సుహాషిణిలు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేసిన మహిళలు ఆలయంలో లలిత సహస్రనామా పారాయణం చేశారు వసంత పంచమి సందర్భంగాలలితామతాను సరస్వతి దేవిగా అలంకరించగా భక్తుల లలితామాతా నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూపలు సరస్వతీ మాతాకు ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు పలకలు అందజేసి చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో 108 శ్రీ చక్ర సహిత లలితామత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆలయ ట్రస్టీ సభ్యులు సభ్యులు మాతలు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## పిడిఎస్ బియ్యం అమ్మినా, కొన్నా నేరమే

- సిఐ నిరంజన్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం అమ్మినా, కొన్నా నేరంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, ఎవరూ కూడా పిడిఎస్ బియ్యం దళారులకు అమ్మవద్దని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కోదండ రామాలయం వద్ద ముందస్తు సమాచారం మేరకు ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సివిల్ సప్లై అధికారులతో కలిసి సోమవారం వాహనాలు తనిఖీ చేయుచుండగా.. బొలెరో వ్యాన్ నంబరు టీఎస్ 21 7963 గల వాహనంలో సుమారు 25 క్వింటాల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. అట్టి వ్యానులోని బియ్యమును స్వాధీనపరచుకొని, తదుపరి చర్య నిమిత్తం వ్యాను డ్రైవర్ ,యజమాని పై తగు చర్య నిమిత్తం పంచనామా వ్రాసి స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

## అప్పుల బాధతో యువకుడి బలవన్మరణం

ఎండపల్లి ,ప్రభాత వార్త:



అప్పుల బాధతో మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అంబారి పేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు అంబారి పేట గ్రామానికి చెందిన అల్లె సాగర్(28)కు మూడు నెలల క్రితం వివాహం అయ్యిందని మృతుని తండ్రి అల్లె చంద్రయ్య గత నెల రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లడం జరిగిందని కాగా, మృతుని వివాహానికి, మృతుని తండ్రి గల్ఫ్ వెళ్ళుటకు 5 నుండి 6 లక్షల రూపాయల వరకు అప్పు కాగా ఆ అప్పులు ఎలా తీర్చాలో మదన పడేవాడని ఇదే విషయమై మృతుడు తరచుగా కుటుంబ సభ్యులకి గల్ఫ్ లో ఉన్న తండ్రికి చెప్పుకుంటూ మనస్తాపం చెంది జీవితం పై విరక్తి చెంది ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుని తండ్రి అల్లె చంద్రయ్య గల్ఫ్ నుండి వచ్చిఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూతన పంచాయతీ ఏర్పాటుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వినతి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం వెల్దుర్తి అనుబంధ గ్రామం బావాజీపల్లె గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగల కుల సంఘం సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినీ కోరాగ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐ ర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగింత

-సిఈ ఐఆర్ టీం ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కోరుట్ల పట్టణంకి చెందిన అబ్దుల్ జలీల అనే వ్యక్తి 20 రోజుల క్రితం 1,46,000 రూపాయల విలువగల ఆపిల్ 16 పి ఆర్ ఓ పొగ అతను వెంటనే సి ఇ ఆర్ పోర్టల్ లో ఫోన్ నెంబర్ ను మరియు ఐ ఎం ఈ ఐ నంబర్ ను అప్లోడ్ చేయడం జరిగింది. సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఆ యొక్క ఫోను ట్రేస్ చేసి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా బాధితునికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే సీఈఐ ర్ పోర్టల్ పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోయినటువంటి ఫోన్ ను త్వరితగతిన ట్రేస్ చేసి బాధితునికి అప్పగించినందుకు సి ఈ ఐ ఆర్ టీమ్ ను ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ మరియు దినిశ్ టీం పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శ్రీ సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వసంత పంచమిని పురస్కరించుకొని ధర్మపురి శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కొలువై ఉన్న మహా సరస్వతి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి సుహస్తాలతో పంచామృత అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతర ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాలను అందజేసి ఆశీర్వాదాన్ని అందజేశారు .నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లడుతూ రాబోవు కాలంలో ఈ ప్రాంత విద్యార్థులంతా మంచి ఉద్యోగతను పొంది ఈ ప్రాంత ప్రజలందరూ సుఖిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్ టి ఎ సభ్యులు కమటాల శ్రీనివాస్ ఆలయ నిర్వహకులు మార్కెలాసం కాసం మధు మంత్రి శ్రీనివాస్ చెట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వసంత పంచమి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సోమవారం వసంత పంచమి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో భక్తులు వైభవంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపాన గల పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న సరస్వతి మాత ఆలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం కోసం దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. పెద్ద ఎత్తున భక్తులు, విద్యార్థులు, ప్రజలు దేవాలయానికి వచ్చి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములను వితరణ చేశారు. పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటి గందె శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, అపరాధ ముత్యం రాజు, పూజారులు తిరునగరి తిరుమలేష్, తిరునగరి సత్యనారాయణ, స్వామి, లలిత్, కుమారాచార్యులు, కుర్ర ప్రదీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### - ఆల్ఫోర్స్‌లో

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హోమము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు. చిన్నారులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## వైభవోపేతంగా భద్రకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వేడుకలు

వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 1 ఫేజ్ 2లోని భద్రకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని ఆలయంలో కలశ పూజ, గణపతి పూజ, నవగ్రహ, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హోమం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించారు. ఓసిపి 1లో రక్షణతో కూడిన ఉత్పత్తి వృద్ధి, ఉద్యోగుల సంరక్షణ, వారి కుటుంబ సభ్యుల బాగోగులకై ప్రతి ఏడు ఆనవాయితీగా వసంత పంచమి రోజున నిర్వహించే ఆలయ వార్షికోత్సవం వేడుకను ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసార్ల శ్రీనివాస చారి వేద మంత్రాలతో నిర్వహించిన పూజల్లో ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ దంపతులు, ఓసిపి 1 ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్ సంధ్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గని మేనేజర్ ఉదయ హరిజన్, రక్షణ అధికారి పేరాల శ్రీనివాస రావు శ్రీదేవి దంపతులు, పర్యావరణ అధికారి కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణలతోపాటు, ఆర్జీ 3 ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావు, గునిగంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాదుగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

సామూహిక అక్షరాభ్యాసాలు.. పుస్తక పూజ, విజయ కంకణ ధారణ.. బంగారు కిరీటం బహుకరణ

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతీ దేవాలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ సరస్వతీ మాత జన్మదినమైన వసంత పంచమిని పురస్కరించుకుని స్థానిక శ్రీ జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు గౌతం శర్మ, వినయ్ శర్మ గారల వైదిక నిర్వహణలో సరస్వతీ అమ్మ వారి మూలవిరాట్టుకు, ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం, పుస్తక పూజ, విజయ కంకణ ధారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు నిలయం, జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ మాత జన్మదినం రోజున అక్షరాభ్యాసం, పుస్తక పూజ చేయడం వల్ల ఉత్తమ విద్యతో పాటు పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ వేడుకలో భక్తులు, విద్యార్థులు తీర్థ, పులిహోర ప్రసాదాలు అందజేశారు. స్థానిక వాస్తవ్యులు విక్టరీ సెల్ పాయింట్ అధినేత మచ్చ వెంకటరమణ వాణి దంపతులు 21 గ్రాముల బంగారు కిరీటాన్ని బహుకరించారు. ఉత్సవ దాతలుగా పిస్సంశెట్టి శ్రీనివాస్ జ్యోతిర్మయి దంప తులు వ్యవహరించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె గంగాధర్ చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు గద్దం మధు, బెజ్జారపు రాజు, గాజంగి లక్ష్మీపతి, అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, కల్లూరి సాయి మరియు పులిహోర ప్రసాద వితరణ లో శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేయాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీళ్లు రాకపోవడం వల్లప్రజలందరికీ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, నీటి సరఫరాకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు దిన చర్యలోభాగమైన నీళ్ల అందకపోవడంతో ఇంటి అవసరాలు తీర్చుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. గత ఐదు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మత్తుల కారణంగా మున్సిపల్ నుండి రెండే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, కానీ ఈ రెండు ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు అవసరమయ్యే నీటి ఎద్దడిని తీర్చడం ఇబ్బంది కరమన్నారు. పట్టణంలోని జనాభాని దృష్టిలో పెట్టుకొనిప్రజల దాహార్తిని తీర్చడానికి కోరుట్ల పూలు వాగులోని పంపు హౌస్ ద్వారా మిషన్ భగీరథ పైపు లైన్లకి లింకు కలిపి నీటి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త:



గత నెల 14 డిసెంబర్ 2024 తేదీన సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సర్ సివి రామన్ ఒలం పియాడ్ పరీక్ష ఫలితాలను నేడు ప్రకటించిగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిం చారు. రెండవ తరగతి విద్యార్థి దానవేని ప్రణతి రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించగా అదే తరగతిలోని మరో విద్యార్థి ఎలిగేటి వేదశ్రీ జిల్లా రెండవ ర్యాంక్ మొదటి తరగతి విద్యార్థులు క్యాతం ధాన్విశ్రీ జిల్లా మొదటి ర్యాంక్ సంకెక్కొని రెండవ ర్యాంక్ ను సాధించగా ఐదవ తరగతికి చెందిన నలిగొండ శ్రీసాయి గణేష్ జిల్లా మొదటి ర్యాంక్ మరియు 8వ తరగతి విద్యార్థి మ్యాకల ప్రజ్వల జిల్లా రెండవ ర్యాంక్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థు లు అకాడమిక్స్ తో పాటు ఒలింపిక్ టాలెంట్ టెస్ట్ వంటి ఎగ్జామ్ ల లో జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించడం గర్వకారమని మరియు విద్యార్థుల ఆల్ రౌండ్ ప్రతిభ మాపై మరియు మా అధ్యాపక బృందంపై మరింత బాధ్యత పెంచిందని కెపిఎస్ ప్రిన్సిపాల్ తెలిపారు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఈనెల 16 ఫిబ్రవరి నా హైదరాబాద్ లో నీ లలిత కళాతోరణం పబ్లిక్ గార్డెన్ యందు జరిగే బహుమతి ప్రధానోత్సవ ప్రోగ్రాం నందు మెడల్ , సర్టిఫికెట్ మరియు క్యాష్ ప్రైజ్ అందుకోబోతున్నారని తెలియజేశారు.

## పిసిసి పిలుపుమేరకు ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపించిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్లతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల కోట్ల రూపాయల అప్పు చేసిందని అయినా ఈ బడ్జెట్ లో కూడా తెలంగాణకు మొండి చేయి చూపించిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్ లక్ష్మీనారాయణ నయం తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో ఉద్యోగులకు నిరాశే మిగిలింది

టిఆర్టిఎఫ్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ గంగుల రణధీర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన 202526 బడ్జెట్ ఉద్యోగులకు గోరంత ఉపశమనంగా కనబడుతున్నా, కొండంత నిరాశ, నిస్పృహలే మిగిల్చాయని టిఆర్టిఎఫ్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ గంగుల రణధీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 లక్షల రూపాయల వరకు టాక్స్ మినహాయింపు ఇస్తూనే 12 లక్షలు ఆదాయంపైన దాటిన వారికి 04 లక్షల నుండే తిరిగి టాక్స్ రాబట్టడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. దీనిని కనీసం 05 లక్షలకు పెంచాలని, అలాగే స్టాండర్డ్ డిడక్షన్ ను 02 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టాక్స్ పాత రెజ్యూమ్ నుండి కొత్త రెజ్యూమ్ కు అందరినీ మార్చి నూతన టాక్స్ తో నడ్డివిరిచే ఎత్తుగడలో భాగమేనని ఆరోపించారు.

# కోరుట్ల వార్త



## తెలుగు బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపికయిన మన్నెగూడెం చిన్నారులు

భీమారం, ప్రభాతవార్త;





తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి అద్వర్యంలో మీనాక్షి నృత్యకళా నిలయం మెట్ పల్లి వారిచే నిర్వహించబడిన"ద్విశత పేరిణి నృత్యోత్సవం 2025" లో భాగంగా తెలంగాణ సాంప్రదాయ పేరిణి నృత్యంపై ఒకేసారి 216 మంది విద్యార్థుల బృంద నృత్యం స్థానిక మెట్ పల్లి అంబెద్కర్ స్టేడియంలో ఆదివారం రోజున సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై ఒకేసారి 216 మంది విద్యార్థులు పేరిణి నృత్యం ప్రదర్శించి చూపరులను మంత్రముగ్ధులను చేశారు. ఈ ప్రదర్శనను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరి మెంబర్ అశోక్ కుమార్ తిలకించి తెలంగాణలోనే మొట్ట మొదటిసారి ఇంత పెద్ద మొత్తంలో పేరిణి నృత్యం నిర్వహించటం ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ నృత్య బృందం లో భీమారం మండలం మనగూడెం గ్రామానికి చెందిన గట్ల గంగాధర్త్రివేణి కూతురు వంశిక అలాగే వడ్లకొండ సుదర్శన్కృష్ణవేణి కూతురు అక్షిత పాల్గొన్నారు. వీరు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారి ద్వారా మెమెంటో, ప్రశాంసపత్రం అందుకున్నారు. ఇంత పెద్ద నృత్య బృందం లో మన్నెగూడెం గ్రామానికి చెందిన వంశిక, అక్షిత పాల్గొని ప్రసంసాపత్రం పొందడంతో గ్రామంలోని పలువురు ఇరువురికి అభినందనలు తెలుపుతున్నారు.

## చలో హైదరాబాద్ కరపత్రం ఆవిష్కరణ



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కొరకై ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతకల మహాసభ కరపత్రాన్ని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకై నిర్వహించే ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ పురస్కారం అందుకున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్తాడ్ రాజశేఖర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు శనిగరపు వినోద్, కోరుట్ల మండల అధ్యక్షులు కుంటాల శీను, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మండల అధ్యక్షులు ఎర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం జిల్లా అధికారులతో సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన నేషనల్ డిజాస్టర్ రిస్పాన్స్ ఫోర్స్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం జిల్లా అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ, తక్షణ చర్యలు, సహాయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చిం చారు. సమావేశంలో ప్రకృతి విపత్తులు, ముఖ్యంగా వరదలు, భూకంపాలు, తుపాన్లు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరంగా చర్చించబడింది. జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, మునిసిపల్, విద్యుత్, రోడ్లుభవనాలు, తాగునీరు, పౌర సరఫరా తదితర శాఖల అధికారులు సమా వేశంలో పాల్గొన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం విపత్తు సమయంలో ప్రజలను రక్షించే విధానాలు, సహాయ చర్యలు, అత్యవసర సేవల అందుబాటును మెరుగువరచడం, విపత్తు నివారణ చర్యలపై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించింది. అలాగే, మునుపటి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, విపత్తు నిర్వహణలో మెరుగైన విధానాలను అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ మాట్లాడుతూ, "జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం అత్యంత కీలకం. విపత్తు సమయంలో వేగంగా స్పందించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ముందస్తు ప్రణాళికలు, అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి" అని తెలిపారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం త్వరలో జిల్లాలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ (అభ్యాసం) నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ఎన్డీఆర్ఎఫ్ అధికారి ముఖేష్ కుమార్ ఆర్డిఓ మధుసూదన్ కలెక్టరేట్ ఏవో హనుమంతరావు , జిల్లా స్థాయి అధికారులు, విభిన్న శాఖల అధికారులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రతినిధులు హాజరయ్యారు.

# జగిత్యాల వార్త

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ మోరాపెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లె గంగారం ఆధ్వర్యంలో ఈ నెల 7న జరగబోయే చలో హైదరాబాద్ భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ లక్ష డప్పులు పోస్టర్ ను మోరాపెల్లి అంబేద్కర్ ప్రధాన కూడలి వద్ద సోమవారం రోజున ఆవిష్కరించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్షల డప్పులు వేయిల గొంతులు అనే నినాదం తో ఎస్సి వర్గీకరణ అమలుకై హైదరాబాద్ లో జరిగే భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బొల్లె గంగారాం గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ గంగాధర్ కాంతయ్య బట్టు వేణు నడిపి లక్ష్మణ్ ముత్తయ్య రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అలాగె జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను జగిత్యాలలో కలిశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాజంగి నందయ్యా, రాజేందర్, నేహాల్,భూమేశ్వర్,లక్ష్మణ్,గుండా మధు, రఘువీర్, ధ్యావరా శ్రీనివాస్, బాల ముకుందం, రాజ్ కుమార్, నారాయణ, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్,రామకృష్ణ రెడ్డి, మనోహర్, శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధన్వంతరి దేవాలయంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ ధన్వంతరి దేవాలయంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు జరిగాయి. అందులో భాగంగా సోమవారం సూర్య భగవానుని శోభయాత్ర పట్టణంలోని వీధులగుండా సాగింది. ఆలయ అర్చకులు చిలకముక్కు నాగరాజు, విష్ణు శర్మ, కార్యక్రమ క్రతువు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, అధ్యక్షులు పాలితేపు శంకర్, వి. శంకర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం,నాగరాజు, విద్యాసాగర్ రావు, అరుణ, లత లత, స్వాతి, సత్యవతి, గంగాధర్, అరుణ్ తేజ్, రమేష్, విజయ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ వెల్దుర్తి హామ్లెట్ గ్రామం బావాజీపల్లి ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలనీ కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన బావాజీ పల్లి గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

## ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడ సంఘం సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితా పూర్ గౌడ సంఘం సభ్యులు సోమవారము రోజున ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి



నివాసంలో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అంకం సతీష్ గౌడ సంఘ సభ్యులు ఉన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు దుమాల గంగారాం, బోనగిరి కిషన్, నక్క రమేష్, దుమాల రాజ్ కుమార్, బోనగిరి నారాయణ, దుమాలతిరుపతి, సంగెపు ముత్యం,కొల్లూరి సురేందర్, బాపూరపు గంగారాం, దాసరి సతీష్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన నలువాల తిరుపతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జగిత్యాల మండలం రూరల్ గ్రామం నర్సింగాపూర్ చెందిన నలువాల తిరుపతిని నియమించినట్లు రాష్ట్ర బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. నలువాల తిరుపతి గతంలో పార్టీలో మండల అధ్యక్షులుగా వివిధ పదవులు చేపట్టి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ నియామకం జరిగినట్లు తెలిపారు ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన నలువాల తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోలింగ్ బూత్ స్థాయిలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోయి పార్టీలో యువకులను నిరుద్యోగులను జాతీయభావం కలిగిన వారిని పార్టీలోకి చేర్చుకొని పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ ఎంపిటీసి స్థానాలను కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు శ్రీమతి భోగ శ్రావణి లకు నాయకులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియ జేశారు

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిజామాబాద్ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,నాయకులు అదువల లక్ష్మణ్,బాల ముకుందం, దుమల రాజ్ కుమార్,బోనగిరి నారాయణ, ప్రభాత్ సింగ్ ఠాగూర్,మతీన్, పోతునుక మహేష్,రామకృష్ణ రెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్,రంగు మహేష్,యం ఏ ఆరిఫ్,వంశీ బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్య క్షులు సాయి, చిట్ల మనోహర్,జంగిలి శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయం పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

చిన్నారులకు అక్షరాభ్యాసం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ గీతా విద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలోని సరస్వతి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు గీతా విద్యాలయం, సరస్వతి శిశు మందిరం లో విద్యార్థులను చదివించాలని, ఈ పాఠశాలలో దేశభక్తి క్రమశిక్షణ తో పాటు విద్యను నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా విద్యాలయం పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ నిరసనలు అర్ధరహితం

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని పలువురు మేధావులు, విద్యావేత్తలు ప్రశంస్తుంటే బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణాకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరసనలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. అంతేకాకుండా గతేడాది నుండి తెలంగాణాకు కేంద్రం రూపాయి ఇవ్వలేదని మాట్లాడడం సిగ్గుచేటని ఆరు గ్యారంటీల అమలు విషయంలో తెలంగాణా ప్రజల దృష్టి మరల్చడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ నిరసనలు అన్నారు. ఇటీవలి కాలంలో బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఢిల్లీకి పోవడం ఇప్పడికి ఇరవై ఎనిమిదోసారి అని వెటకారంగా వ్యాఖ్యనించినప్పుడు భారతదేశం అంటే ఫెడరల్ ప్రభుత్వం అని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి హోదాలో ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిస్తే తప్పేంటని ఇలా చేయడం వల్లనే గత పది నెలల్లో కేంద్రం నుండి తెలంగాణాకు యాభై వేల కోట్ల రూపాయలు నిధులు తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామిరెడ్డి, కడియం కావ్య, సురేష్ శెట్కార్, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవులు బహిరంగంగ ప్రకటించిన విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొడంగల్ కు కేటాయించిన నిధులు మిగతా నియోజకవర్గాలకు ఎందుకు కేటాయించలేదని ముఖ్యమంత్రి, మంత్రుల ఇంటి ముందు నిరసనలు తెలియజేస్తే బాగుండేదని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు దమ్ముంటే ఆరు గ్యారంటీల అమలు విషయంలో ఎమ్మెల్యేలను మంత్రులను ఎక్కడికక్కడ నిలదీస్తే హర్షిస్తామని హితవు పలికారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాలా తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, నాయకులు మోహన్ రెడ్డి, కాశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



డ్రైవర్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. మండలంలోని గోదూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తు దేవాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా డివిజన్ డ్రైవర్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారి వంతుగా ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గులావత్ శివలాల్, గుట్టయ్య, సంపత్ గౌడ్, గంగాధర్, రాజయ్య, నరసయ్య, మోహన్, గంగారెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆలయంలో రాధా గోవర్ధన ధారి బ్రహ్మోత్సవం

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మెటుపల్లి మండలం లోని చౌలమద్ది శివారులో గల ఇస్కాన్ ఆలయంలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకుని రాధా గోవర్ధన ధారి బ్రహ్మోత్సవ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా..హరి నామ సంకీర్తనలతో పారవశ్యం పొందారు. కార్యక్ర మంలో భాగంగా మహా అభిషేకం,56రకాల నైవేద్యం, మహా అరతి, ప్రవచనం, ఉంజల సేవ, శ్రీ శ్రీ రాధా గిరిధారి గరుడ వాహన సేవ,తదనం తరం భక్తులకు భోజనాల ప్రసాద వితరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో హరే కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల ద్వార సత్వర సేవలు

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మీసేవా కేంద్రాలతో ప్రజలకు సత్వర సేవలు అందించవచ్చని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి నూతనంగా వచ్చిన మీ సేవ కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీ సేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని, నిర్వాహకులు ముదాం సింధు హరీష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు ముదాం నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి 20వ సంవత్సరం వార్షికోత్సవ వేడుకలను సోమవారం రోజున అధ్యక్షులు చౌదారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ జిల్లా నాయకులు శివ శ్రీనివాస్ శివరామ కిషన్ మేడి రాకేష్ అశ్విని మీడి సురేందర్ , సంతోష్ రామ్ చరణ్, మహిళలు శివ మల్లేశ్వరి శివ అమృత భారతి మధు శ్రీ స్వప్న అంజలి వజ్ర రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల వితరణ

మేడిపల్లి, ప్రభాతవార్త:



దొంగ తనాలు అశాంఘిక కార్యక్రమాలు లు జరగకుండా మేడిపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మపురి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుమల లావణ్య, లక్ష్మన్, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ బీమవరం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ మకిలీ ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ తెలు నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ మర్రం నర్సారెడ్డి వినయ్ రెడ్డి భూమేష్ రాజు మతీన్ మధుకర్ రాజేందర్ శంకర్ రెడ్డి శ్యాంశుందర్ రెడ్డి ధోనిపాల్ శంకర్ శ్రీనివాస్ రెడ్డి బాలకృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ లో సోమవారం భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



వసంత పంచమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో సోమవారం వాసవి హై స్కూల్లో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు మైలరపు రాంబాబు ఆధ్వర్యం లో సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు లింబద్రి హేజరయ్యారు అనంతరం అయన మాట్లా డుతూ వసంత పంచమి సరస్వతి మాతా ఆశీస్సులు పిల్లలకు కలగాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి సంఘము కార్యదర్శి ఎల్మీ రవి సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ ఛతీంద కేదార్నాథ్ జిల్లా అదనపు కార్యదర్శి కట్కం శంకర్ వెలగందుల జలంధర్ వెలగందుల లక్ష్మీ నరసయ్య బందారి గోపి బందారి ప్రసాద్ సాయిరాం సందీప్ జగదీశ్వర్ పాల్గొన్నారు

## పసుపు కొనుగోళ్లు ప్రారంభం

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ లో సోమవారం ట్రేడర్స్ పసుపు కొనుగోళ్లను మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పుల్లూరి నవీన్, సంగు గంగాధర్,అనంత రెడ్డి , రైతులు, కొనుగోలు దారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని డి 2టైప్ క్వాటర్ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరా భ్యాస కార్యక్రమం నిర్వహించారు. రామగుండం అర్బన్ సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ టీచర్ కే.సుజాత అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సహాయకురాలు పుష్ప, యువతరం పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, పేరెంట్స్ మిట్టపెల్లి మోనిక, జీల మోనిక, సతీష్, జిమ్మిడి పద్మ, కృష్ణ స్వామి, పి.పద్మ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో అఘోరీ హల్చల్

**-జిల్లెల్ల వద్ద అఘోరిని అడ్డుకున్న పోలీసులు..**
**-కారు నుంచి దిగని అగోరి..**
**-సుమారు మూడు గంటలకు పైగా కారులోనే కూర్చున్న అగోరి**
**-వేములవాడ ఆలయంలోని దర్గాను కూల్చివేస్తానని ఇటీవల అఘోరీ ప్రకటన**
**-వెకిల్ టోషన్ ద్వారా సిద్దిపేట జిల్లాకు తరలించిన పోలీసులు**

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:
రాజన్న సిరిసిల్ల జిల్లాలో లేడి అఘోరి మాత ప్రత్యక్షమై హల్చల్ చేసింది.దర్గా ను కూల్చాడానికి వేములవాడకు బయలు దేరిన అఘోరి ని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పోలీసులు అడ్డుకున్నారు.ఈ మేరకు వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చు తానని అఘోరీ హెచ్చరిక నేపథ్యంలో పోలీసు యం త్రాంగం అప్రమ త్తమైంది. ఫిబ్రవరి 3వ తేదీన రాజన్న సన్నిధికి వస్తానని సోషల్ మీడియా లో ముందే చెప్పిన అఘోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ శివారులోకి రాగానే పోలీసులు అపివేశారు. ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులతో అఘోరీ మాత వాగ్వివాదానికి దిగింది. వేములవాడ వెళ్లేందుకు అఘోరీ మాత ప్రయత్నం చేసిన పోలీసులు ఒప్పుకోలేదు.దీంతో సుమారు సుమారు మూడు గంటలు జిల్లెల్ల గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. అగోరిని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.మూడు గంటలకు పైగా బయటకు రాకుండా కారులోనే వున్న లేడి అఘోరి ని వెకిల్ టోషన్ ద్వారా సిద్దిపేట జిల్లాకు పోలీసులు






తరలించారు.దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..

# బడ్జెట్లో తెలంగాణ ఊసే లేదు

**-తెలంగాణకు ఎనిమిది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉన్న బడ్జెట్ శూన్యం**
**-వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**


సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ఉసే లేదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం 8 ఎంపీ స్థానాలు ఇద్దరు మంత్రులు ఉన్న తెలంగాణకు శూన్యాన్ని మిగిల్చిందని అన్నారు . అంబేద్కర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయిం చకపోడం పట్ల మహా నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ టీపీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనా పైసా ఇవ్వకుండా రాష్ట్రాన్ని విస్మరించిం దన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రనికి మొండి చేయి చూపెడు తుందనీ ఆరోపించారు . ఎన్నికలు ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రా లకు అధిక బడ్జెట్ కేటాయిస్తుందన్నారు. బీహార్, ఢిల్లీలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రాలకే పెద్ద పీట వేస్తుందన్నారు. 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రుల చేతకానితనం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు. బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు ఒక్కసారన్న కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మా తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వండి అని అడిగిన పాపానా పోలేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మగారాన్ని పట్టించుకోకుండా , పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇవ్వడం లేదన్నారు.ప్రజా ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం అందించడం లేదన్నారు.రాష్ట్రం నుండి లక్షల కోట్లు పన్నుల రూపంలో తరలించకపోతున్న రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదన్నారు. మహానగరలు అభివృద్ధి చెందుతనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ విశ్వ నగరంగా ముందుకు పోతున్న కనీసం ఒక్క రూపాయి కూడా హైదరాబాద్ అభివృద్ధి కేటాయించ లేదన్నారు. మహిళా మంత్రిగా నిర్మల సీతా రామన్ మహిళ లోకాన్ని విస్మరిస్తుందన్నారు. పేదలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారికి తమ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లా ప్రజా ప్రభుత్వం ఆడంబరాలకు పోవడం లేదునారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ , మహిళ పట్టణ అధ్యక్షురాలు స్వరూప, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, సూర్య దేవరాజ్, ఆకునూర్ బాలరాజ్, యేలె లక్ష్మీ నారాయణ, మ్యాన ప్రసాద్, ఆడెపు చంద్రకళ, చందన, భాను తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల బాగోగులు చూడని ప్రభుత్వం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని జంగంరెడ్డి పల్లె గ్రామంలో ఉన్న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల వంశీ కృష్ణ , అక్కెం సురేష్ ఐశ్వర్య వివాహాలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పాల్గొన్నారు .నూతన వధూ వరుల ను ఆశీర్వదించారు. నర్సక్కపేట గ్రామంలో గత మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న రైతు తిప్పరవేణి శ్రీనివాస్ కుటుంబాన్ని మరియు బద్దం తిరుపతి రెడ్డి,అన్నాడి వెంకటవ్వ కుటుంబాలను పరామర్శించాడు .ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను విస్మరించిందన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధం వేణు జితేందర్ గౌడ్ ,నర్సింహారెడ్డి ,అనిల్ రఘు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామంలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు అని అన్నారు కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు సీనియర్ నాయకులు గంగారెడ్డి మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న మాజీ ఉప సర్పంచ్ నలువల పద్మ తిరుపతి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసిఫ్ పులిశెట్టి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్ బాలే చందు ముప్కెం పోచమల్లు గౌడ్ పెండెం శ్రీనివాస్ చిట్యాల గంగరాజం, మొర్రి సురేష్,కుంట వెంకన్న, బొల్లారపు రాజేశం,భీమన్న, చంద్రయ్య,గంగాధర్, యాళ్ల మహేష్ ఏలేటి నరేష్ కోల గంగ రెడ్డి లైశెట్టి రమేష్ స్తంభం అంజన్న ఇట్యాల గంగారాం మామిడి రాజి రెడ్డి అరిగేల వేణు కోరుట్ల గంగాధర్ శేఖర్ ధరి అంజన్న బందెల రెడ్డి బొల్లారపు ముత్యం మగ్గిడి రెడ్డి ఇప్పల గంగాధర్, బడుగు శీను దర్శన్ గోపాల్ వీరబత్తిన శ్రీనివాస్, సింగారపు రమేష్,రియాజ్, యూసఫ్ సోహెల్ సైఫ్ అబిబ్ ఖాదర్, పల్ల దిలీప్,కొప్పు మహేష్,వేణు,సుమంత్, రవి అజయ్ మహిళలు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## ఘనంగా రాధా కృష్ణ కళ్యాణం

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో గల శ్రీ గీతా మందిరం ఆలయంలో శ్రీ మద్భాగవద్గీతా సేవా సమితి 35 వ మరియు శ్రీ గీతా మందిరం 25 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాతం. నిత్యహవనం. జ్ఞానష్టుట్క. శ్రీ రాధా కృష్ణ కళ్యాణం. మహాపూర్ణాహుతి స్వామివారి రథోత్సవం బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ గారి ఆధ్వర్యంలో పంతులు పాలెపు రవీందర్ శర్మ కాలనాథభట్ల మణికంఠ శర్మ శ్రీమాన్ గోపాలకృష్ణాచార్యులు శ్రీమాన్ నరసింహచార్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి జి రామ్ రెడ్డి చేపూరి శ్రీకర్ ఈశ్వరయ్య సెట్ మహిళా భక్త బృందం వివిధ మండలాల నుంచి వచ్చినటువంటి భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు

## టిజీ పిఈటిప క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీపీ ఈటిప క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి జిల్లా సమకృత కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుప్పటి రవికుమార్ , ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ , కోశాధికారి తడకల శ్యాంసుందర్ , ఉపాధ్యక్షులు ఎస్ రాజు, సంధ్యారాణి , జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ కార్యదర్శులు బి పరశురాములు, ఎల్ రమేష్ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ ,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు టీ.సురేష్ తదితరులు పాల్గొన్నారు

## గృహప్రవేశానికి హాజరైన ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం వెలుగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిపిరిశెట్టి రఘుపతి నూతన గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైయ్యారు ఈ కార్యక్రమంలో మండ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు న్యాయం

**-నూతన నిర్మాణాలకు ప్రాజెక్టులకు డబ్బులు కేటాయించ పోవడం విడ్డూరం**

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**-తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జగిత్యాలలో కాంగ్రెస్ ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్రం బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి డబ్బులు కేటాయించకపోవడం అన్యాయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డాడుకేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో డబ్బులు కేటాయించక పోవడంపై నిరసనగా సోమవారం ఇందిరా భవన్ నుండి తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపినా, తెలంగాణ రాష్ట్రానికి మాణిక్యమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు నిర్మాణం వంటి ప్రాజెక్టులకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, పీసీ సీ అధ్యక్షుడు పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆద్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూల నుండి జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజక వర్గాల నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకుని, తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందంటూ ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్థానిక తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ గా తరలి వచ్చి, రోడ్డు పై బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు



చేశారు. తెలంగాణకు నిధులు కేటాయించెంత వరకు కేంద్ర ప్రభుత్వ వైఖరి పై పోరాటం చేస్తాం అంటూ నినాదాలు చేశారు... పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అంటూ 62 లక్షల కోట్ల అప్పును 181 లక్షల కోట్లకు పెంచారు. మూసి ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్ నిర్మాణం కోసం కేంద్రానికి రు. 1 లక్ష 60 వేల కోట్ల ప్రతిపాదనలు పంపినప్పటికి ఒక్క రూపాయి కేటాయించలేదు. అన్నారుఇళ్లు లేని నిరుపేదలందరికీ అందరికీ ఇళ్లు అంటూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గతేడాది 30 వేల కోట్లు కేటాయించగా ఈ ఏడాది 20 వేల కోట్లకు తగ్గించారు. అన్నారుఇళ్ల నిర్మాణాలకు నిధులు తగ్గించి అందరికీ ఇళ్లు ఎలా సాధ్యం.. అవుతుందన్నారురాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐ ఐ ఎం ల ఏర్పాటుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పేర్కొన్నారురైల్వే కోచ్ కర్మాగారం ఏర్పాటు, మామ్నూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణం కలగానే మిగిలింది. పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా ప్రకటించాలి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా. నిధుల కేటాయింపు లేదు.. అన్నారువరికి ప్రత్యామ్నాయంగా మామిడి రైతులకు ప్రోత్సాహకం కోసం మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి. అన్నారుఆర్మూర్ నుండి అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి. అన్నారుజాతీయ ఉపాధి హామి పథకానికి నిధులు పెంచలేదు.. ఎందుకని ప్రశ్నించారురైతులను రుణ విముక్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 21 వేల కోట్లు పంట రుణ మాఫీ చేసినా, కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయలేదు. రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్రానికి ప్రోత్సాహ కంగా ఎటువంటి నిధులు కేటాయించలేదు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..జీవన్ రెడ్డి అంటే జగిత్యాల.. జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కేంద్ర వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి బండి సంజయ్ మంత్రులుగా ఉండి ఒక్క రూపాయి తీసుకురాలేదు. బడ్జెట్ లో నిధుల కేటాయింపుల్లో ఒక్క రూపాయి కేటాయించుకున్న నోరు మెదపడం లేదు..మోడీ నల్లధనం తీసుకు వస్తా.. పేదల ఖాతాలో 15 లక్షలు వేస్తా అన్నారు..దేవుడి పేరు చెపుతూ పబ్బం గడుపుకోవడం మినహా ,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువాడి కృష్ణారావు,కొత్త మోహన్ బండ శంకర్ జున్ను రాజేందర్ రాజ్యాంగనందయ్య కల్లపల్లి దుర్గయ్య గాజుల రాజేందర్ కమటాల శ్రీనివాస్ దేవేందర్ రెడ్డి ఉప్పాల అశోక్ రేపల్లె కృష్ణ అల్లాల రమేష్ రావు మామిడిపెల్లి మహిపాల్ , తాటిపర్తి శోభారాణి కరుణాకర్ రెడ్డిజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ,పిప్పరి అనిత అనుమల్లా జయశ్రీ, చందా రాధా కిషన్ రావు మన్సూర్ రాజేందర్ శ్రీనివాస్ రెడ్డి , మునిందర్ రెడ్డి వెంకట్ రెడ్డి గంగాధర్ శ్రీరామల గంగాధరరఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ**

**-నులి పురుగుల నివారణకు**

**మందుల పంపిణీపై అదనపు కలెక్టర్ సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 10,2025న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని, నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ, నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, 695 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు, 53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 119 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయా లని అన్నారు. ప్రతి అంగన్ వాడి కేంద్రం, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఎపిహెచ్సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందు బాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్కు వివరించారు. 495 మంది ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటు న్నారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10,2025 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17,2025 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి



స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజ యాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలు అందిచాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్డులో పట్టణానికి చెందిన ప్రథమ చికిత్స దారుడు అయిల రమేశ్ ఆధ్వర్యంలో జె.ఎస్.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సుల్తానాబాద్ లో అధునాతన సౌకర్యాలతో ఆస్పత్రిలో అనేకమంది నిరుపేద ప్రజలకు అతి తక్కువ ధరలో వైద్య సేవలు అందించడం అభినంద నీయమని ఈ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు ఈ ఆసుపత్రి అనుగుణంగా ఉంటుందని అన్నారు. అనంతరం వివిధ వార్డులను స్థానిక ప్రజాప్రతినిధులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు, సయ్యద్ మస్రత్, సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, హాస్పిటల్ యాజమాన్యం స్థానిక నేతల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు కృషి

**సివిల్ కోర్టు సీనియర్ జడ్జి నాగేశ్వరరావు**

మెట్పల్లి, ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు న్యాయవాదులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, క్యాన్సర్ వ్యాధి గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని మెటుపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. మెటుపల్లి కోర్టులో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు క్యాన్సర్ నివారణ పై సీనియర్ సివిల్ జడ్జి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్లాస్టిక్ వస్తువులు, కల్తీ ఆహార పదార్థాలు వాడవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ సంబంధిత లక్షణాలను త్వరితగతిన గుర్తించినట్లయితే ఆ వ్యాధికి చికిత్స అందించడం సులభం అవుతుందని, ముఖ్యంగా ఆడవాళ్ళలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్. మగవారిలో పొగాకు వాడకం వల్ల ,పొగ త్రాగడం వల్ల వచ్చే ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ (ఓరల్ క్యాన్సర్) తదితర క్యాన్సర్ వ్యాధులకు సంబంధించి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి , న్యాయవాదులు వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, రాంబాబు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, స్రవంతి, హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, ఏ ఎన్ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 122 దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రజల నుంచి 122 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

# నామినేషన్స్ స్వీకరించిన కలెక్టర్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లో నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 12 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్ల ను స్వీకరించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.




# కాకతీయ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో సోమవారం రోజున వసంత పంచమి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ వసంత పంచమి




పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి పూజ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది.అక్షరాభ్యాసం చేయించుకున్న ప్రతి ఒక్క విద్యార్థి కి ఎటువంటి అడ్మిషన్ ఫీజు లేకుండా,వచ్చే విద్యా సంవత్సరం లో 30శాతం ట్యూషన్ ఫీజు కూడా రాయితీ ఇస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. వచ్చే పౌర్ణమి వరకు అడ్మిషన్ డ్రైవ్ ఉంటుందని తెలిపారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో సుమారు 30 మంది నూతన విద్యార్థులు అక్షరాభ్యాసం చేయించుకుని పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో వసంతపంచమి వేడుకలు ఘనంగా సోమవారం జరిగాయి.వసంత పంచమి ని పురస్కరించుకుని వేదపండితులచే సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడింది. అలాగే విద్యార్థులు పసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా++ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం ప్రసాద్, టి.యస్.వి.రమణ హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# భగవతి,ఆర్విన్ ట్రీలో వసంత పంచమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో సర్వతిపూజా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ప్రతి ఒక్కరికి విద్యను ఒక



శక్తిగా ఇవ్వాలని కోరుకుంటూ పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ విద్య అనే శక్తి ఉన్నట్లయితే, దేశాన్నికూడా అభివృద్ధి పథంలోకి తీసుకురావచ్చన్నారు. ప్రతి ఒక్కరు విద్యని నేర్చుకొని ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులంతా పూజా కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ ఆశిష్సులను పొందారు.

# శ్రీ సరస్వతి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండలంలోని గంగిపల్లి గ్రామ శ్రీ సరస్వతి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు సోమవారం పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఆర్య సమాజ్ వేద



పండితులచే శ్రీ సరస్వతి విద్యాలయంలో సరస్వతి యజ్ఞ మహోత్సవం , ప్రత్యేక పూజలు చేపట్టారు. పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. బాసర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి తీసుకువచ్చిన పలక, బలపాలను, పండ్లు, ఫలాలను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కేరింతల చప్పులతో పాఠశాల ఆవరణమంతా మార్మోగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సరస్వతి విద్యాలయంలోని విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణను అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల పెల్లి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ చలిగంటి సంపత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.




# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత..

## ఇద్దరిపై కేసు నమోదు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని ఓ మానేరు ఒడ్డున ఉన్న గ్రామంలో నుండి అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేగురుపల్లి గ్రామంలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను డంపింగ్ చేపట్టి అర్ధరాత్రి లారీలో ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు వెళ్లి గ్రామ సరిహద్దులో ఇసుక లారీని పట్టుకున్నట్లు తెలిపారు. గోదావరిఖనికి చెందిన లారీ డ్రైవర్, ఓనర్ జక్కం శ్రీనివాస్, పాకాల మురళి ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డ ఇసుక లారీని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేపడితే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.

# మానకొండూర్ పీహెచ్ సీ ని సందర్శించిన పీఆర్సీ బృందం...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అన్నారంలోని ఉప కేంద్రాన్ని సోమవారం గాంధీగ్రామ్,తమిళనాడుకు చెందిన (శిళిది )పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీం సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు గర్భిణీ స్త్రీలు,బాలింతలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తప్పనిసరిగా వైద్య సేవలను అందించాలని బీపీ, డయాబెటిక్.క్యాన్సర్. రోగులకు తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఎంఓహెచ్ఎఫ్ డబ్ల్యూ డా.వి. శరవనకుమార్ పిఓఎంసిహెచ్ డా.సన జావీరియా, ఎంఓపిహెచ్ సి డా.సల్మాన్, డిపిఓ ఎన్ హెచ్ ఎం టి .స్వామీ, సిహెచ్ఓ రాజు నాయక్ డా.మానస, సూపర్వైజర్స్ జుబేర్,స్నేహలత . ఏఎన్ఎం.విజయ. ఆశాలు పాల్గొన్నారు.




# విద్యుత్ అధికారుల పొలంబాట

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంగిపల్లి, చెంజర్ల గ్రామాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టెక్నికల్ డి ఈ ఉపేందర్, ఏడిఈ శ్రీనివాస్ పాల్గొని వ్యవసాయ క్షేత్రంలో గ్రామ రైతులతో కలిసి పర్యటించారు. రైతుల సమస్యలను అధికారులు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఈ ఉపేందర్ మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతగా మరమ్మత్తులు చేయవద్దని సూచించారు. రైతులు ప్రతి ఒక్కరూ అధికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ ను వినియోగి ంచుకోవాలని తెలిపారు. రైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటేనే లాభదాయకమన్నారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటే కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాలలో లూస్ లైన్ ఉంటే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు తడిచేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని సూచించారు. ఐరన్ స్టార్టర్లు ఉంటే తక్షణమే తొలగించి ప్లాస్టిక్ స్టార్ట్ లను పెట్టుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు సమస్యల పరిష్కార కోసం విద్యుత్ శాఖ అధికారులకు రైతులు తెలియజేయాలన్నారు. రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో చెంజర్ల ఏఈ లక్ష్మణ్, విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు..



## రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు.. మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు పిసిసి బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర పిసిసి సభ్యుడు, జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంపై పలు విషయాలను పిసిసి అధ్యక్షుడు కృష్ణారెడ్డిని వాకబు చేయగా, హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను, రేపు జరగబోయే స్థానిక సంస్థల స్థితిగతులను కృష్ణారెడ్డి మండలాల వారిగా రాష్ట్ర అధ్యక్షులకు వివరించినట్లు తెలిసింది.



నియోజకవర్గంలో సంవత్సర కాలంగా ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కృష్ణారెడ్డి వివరించారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలకోసం చేపట్టిన ఆరు ప్రజాసంక్షేమ పథకాలపై నియోజకవర్గ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజాపాలనలో నియోజకవర్గ పరంగా అధికారులకు వచ్చిన దరఖాస్తులను, అధికార యంత్రాంగం అన్ని పథకాలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో వారు తలమూనకలై ఉన్నారని కృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో రేపు స్థానిక సంస్థల ఎన్నికలు ఏ సమయంలో వచ్చిన హుజురాబాద్ నియోజకవర్గంలో వార్డు సభ్యులు మొదలుకుని, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపాలిటీల చైర్మన్‌గిరి పదవులు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కట్టబెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారని కృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అనేక విధాలుగా, బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ అధిపత్యపోరులో 2021 నుండి 2023వరకు అభివృద్ధికి ఆమాడదూరంలో నియోజకవర్గం ఉండిపోయిందని పత్తికృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నియోజకవర్గం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉందని, 2028లో హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని పత్తి కృష్ణారెడ్డి పిసిసి అధ్యక్షునికి భరోసా ఇచ్చారు. నియోజకవర్గం కోసం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఐదు మండలాల పరిధిలో మరిన్ని నిధులు విడుదల చేయాలని రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేసారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం...

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త;

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో దళిత బంధు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చిత్రపటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. హుజరాబాద్ నియోజకవర్గ పరిధిలోని దళిత బంధురాని రెండో విడత వారి కోసం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి కి విన్నవించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి దళిత బంధు రెండో విడత నిధుల మంజూరికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి రమేష్ అడ్వకేట్, రాకేష్, పొన్నం చంద్రమౌళి, గిరవేన శ్రీనివాస్ యాదవ్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, దళిత నాయకులు బూజునూర్ చంద్, ఏక్ లింగయ్య, కుమార్, మచ్చ రామచంద్రం, పుల్లూరి కుమార్, రామస్వామి, పుల్లూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోసమే తప్పుడు కుల గణన నివేదికలు

### -- తెలంగాణ బిసి సంక్షేమ సంఘం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బిసిలను తప్పుడు లెక్కలు చూపి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వివరాలు వెల్లడించగా అది సమగ్ర కుల గణన తప్పుల తడకగా వుందని ఉన్నారు. 1931 లెక్కల ప్రకారం దేశంలో 52 శాతం బిసిలు ఉన్నారని, అలాంటిది నేడు బిసిలు 70 శాతం వుంటారని చెప్పారు. ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గతంలో




బిఆర్ఎస్ చేసిన సమగ్ర కుల సర్వేలో 58 శాతం బిసిలను చూపించి మోసం చేశారన్నారు. అదే విధంగా నేడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా బిసి కులగణన నిర్వహించిందని అన్నారు. చాలా మంది నాయకుల ఇండ్లలోకి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహించలేదని, చాలా చోట్ల సర్వే నిర్వహించకున్న చేసినట్టు చూపారని అన్నారు. తెలంగాణలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వాళ్ళు, అగ్రవర్ణాలు బిసి కుల గణనకు సహకరించలేదని అన్నారు. అంతేకాక అగ్రవర్ణాలు సర్వే సిబ్బందిని ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. బిసిలు ఈ రాష్ట్రం లో 60 శాతముకు పైగా వున్నారని గుర్తు చేశారు. అలాగే ప్రత్యేకంగా మైనారిటీ రిజర్వేషన్లు వుండాలని, వారిని బిసి ముస్లింలుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు గండి కొడుతున్నారన్నారు. ఇప్పుడు ఇస్తున్నటువంటి బిసి జనాభా లెక్కల్లో కులగణలో బిసి జనాభా లెక్కలతో పాటు ముస్లిం బిసిలు అని చెప్పి ఏదైతే ఒక పదం వాడారో అది తప్పు అని, బిసి ముస్లింలు అనే పదాన్ని వెంటనే ప్రభుత్వం ఉప సంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై బిసి సంక్షేమ సంఘం తరపున బిసి కమీషన్ ను కలుస్తామన్నారు. బిసి కుల గణనలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలను పూర్తిగా విస్మరిస్తున్నదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నాయకులు మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, సదానందం గౌడ్, ఐలయ్య యాదవ్, ప్రవీణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపించారని బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు రూపాయి కూడా తేకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఆర్ఎస్ఎస్ డైరెక్షన్ లో రూపొందిన కేంద్ర బడ్జెట్ ప్రధాని మోడీ సమక్షంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని ఇదీ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్ పై ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రమే మీ అభివృద్ధి అజెండా అయితే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బడ్జెట్ పై ప్రధానిని, కేంద్ర ఆర్థిక మంత్రిని పునరాలోచింప చేయాలని, తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను వెంటనే కేటాయించాలని యువజన కాంగ్రెస్ గా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేభూషి అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్, శ్రీకర్, ఆకాష్, అరుణ్, సందీప్, రణదీర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## భూ హక్కుల పరిరక్షణ కై కలెక్టర్ కు కంప్లైంట్ చేసిన బీసీ కాలనీ వాసులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రం బిసి కాలనీ చెందిన పద్మశాలి కమ్యూనిటీ సభ్యులు సోమవారం హన్మకొండ కలెక్టర్ ప్రావిణ్య ను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన కొంత మంది వ్యక్తులు తమ భూములను ఆక్రమించారని ఆరోపించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేరుగా ఆమెను కలిసిన కమలాపూర్ బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖితపూర్వ ఫిర్యాదు తో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించారు. మా జాగల్లో ఇల్లు కట్టుకోవాలన్న వారు తరచూ అడ్డుపడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి



ఆగడాలు తట్టుకోలేక మీకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. వెంటనే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు కబ్జా కు గురైన స్థలాలను సేకరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ పద్మశాలీల భూ కబ్జాల సమస్యకు అఖిలభారత హన్మకొండ పద్మశాలి జిల్లా కమిటీ అండగా నిలిచింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకోకుంటే కమలాపూర్ లో పోరాటం చేస్తామని, నిరుపేద పద్మశాలి కులస్తులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని, చర్యలకు వెనుకాడిన యెడల పద్మశాలి కులస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మీడియా కో ఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఈనెల 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు మంది విద్యార్థులకు బహుమతులను స్పెషల్ ఆఫీసర్ అర్చన చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) విద్యార్థులకు బహుమతులుగా డిక్షనరీ లను, మెమొంటో లను అందజేశారు. ప్రథమ బహుమతిగా శ్రీజ, ద్వితీయ బహుమతిగా వర్షిత లకు శంకర్ నారాయణ డిక్షనరీలు, మొమెంటులను మరో ముగ్గురు కన్సోలేషన్ ప్రైజులుగా పూజ, అక్షయ, వైశాలి లకు హ్యాండి డిక్షనరీ మెమొంటోల్లు అందించడం జరిగింది. అనంతరం వసంత పంచమి పురస్కరించుకుని కేజీబీవి విద్యాలయంలోని 325 విద్యార్థులందరికి ప్రతి విద్యార్థికి రెండు పెన్నుల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిలత, మహేశ్వరి, భాగ్యలక్ష్మి, రజని, శ్రావణి, ధనలక్ష్మి, విద్యాలయంలోని ఉపాధ్యాయునిలు అందరూ పాల్గొన్నారు.



# రూ.8 కోట్లతో 108 అడుగుల దాసాంజనేయ విగ్రహ నిర్మాణం

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలో 8 కోట్ల రూపాయలతో 108 అడుగుల అతి పెద్ద దాసాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. రాముని గుండాల కొండపై వసంత పంచమి సందర్భంగా 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు పనులను శుక్రవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులు హాజరై విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేపట్టి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో ఇప్పటికే రాముని గుండాల పేరిట ఆధ్యాత్మిక కేంద్రం ఉండగా, 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతన ఆంజనేయ స్వామి విగ్రహం రాముని గుండాల కొండపై బయటపడిరదని అన్నారు. ఈ క్రమంలో విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ ప్రాంతంలో 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించటంతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాముడు నడిచిన నేలగా గుర్తింపు పొందిన రామగుండంలో దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ విగ్రహ నిర్మాణాన్ని చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# సంపన్నులకు దోచి పెట్టే విధంగా ఉన్న కేంద్ర బడ్జెట్

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

**-బడ్జెట్‌ను నిరసిస్తూ ఖనిలో సిపిఎం ర్యాలీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

2025 26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంపన్నులకు దోచి పెట్టే విధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిపిఎం కార్యాలయం, శ్రామిక భవన్ నుండి మెయిన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధమైనదిగా ఉందని అన్నారు. విద్య, వైద్యం, రైతు, సంక్షేమం తదితర రంగాలను ఈ బడ్జెట్ విస్మరించిందని అన్నారు. ఈ బడ్జెట్ సామాన్యులను దోచి సంపన్నులకు పెట్టినట్టు ఉందని అన్నారు. ఇలాంటి బడ్జెట్‌తో పేదలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించాలని, ప్రాధాన్యత రంగాలకు అధిక కేటాయింపులు జరిగేలా చూడాలని, లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎ.మహేశ్వరి, కమిటీ సభ్యులు వి.నాగమణిలతోపాటు నవీన్, భాస్కర్, అనూష, రజిత, మణెమ్మ, అరుణ జ్యోతి, సరిత, లక్ష్మీ, లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీసామేతంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ శిలాన్యాసం శంకుస్థాపన ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్వరం ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార:



సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాలలో సరస్వతి దేవి పుట్టినరోజు వేడుకలు

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండల కేంద్రంలోని ఆర్వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సర్వస్వతీ దేవి పుట్టినరోజు వేడుకల్ని కరస్పాం డెంట్ సిహెచ్ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విద్యా ర్థులకు అక్షరాభ్యాసం చేయించారు అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిహెచ్ మూర్తి పురోహితులు సుజిత్ శర్మ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# నేత్రదాత కొమురయ్య సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త:

నేత్రదాత కొండ్ర కొమురయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ కొండ్ర వేణు , మండల ప్రధాన కార్యదర్శి అల్లం సతీష్ ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో కొమురయ్య సంస్మరణ సభ వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ యం.పి.టి.సి బోడకుంట చిన్నస్వామి పాల్గొని జ్ఞాపికను భార్య పద్మ, కుమారుడు అనీల్, కూతురు అల్లుడు మోనిక, మల్లేష్ లకు అందజేసి వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బైరాగి వినోద్ పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగముర్తి జాతీయ కార్యదర్శి భీష్మాచారి. ప్రచార కార్యదర్శి వాసు సాన రామకృష్ణారెడ్డి నూక రమేష్ లు అభినందించారు.

# కృష్ణవేణిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

గోదావరిఖని, ప్రభాతవార్త:

వసంత పంచమి సందర్భంగా గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో సోమవారం చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల (డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పాఠశాలలో గల సరస్వతీ మాత విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లల చేత వేద పండిత్కులెన సంతోష్ శర్మ అవధానులు సామూహికంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతిలో అడుగుపెడుతున్న సందర్భంగా వారికి కూడా వేదపండితుల చేత పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పెద్దపల్లి వార్త

# వైభవోపేతంగా భద్రకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వేడుకలు

**- వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




సింగరేణి ఓసిపి 1 ఫేజ్ 2లోని భద్రకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని ఆలయంలో కలష పూజ, గణపతి పూజ, నవగ్రహా, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హోమం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించారు. ఓసిపి 1లో రక్షణతో కూడిన ఉత్పత్తి వృద్ధి, ఉద్యోగుల సంరక్షణ, వారి కుటుంబ సభ్యుల బాగోగులకై ప్రతి ఏడు ఆనవాయితీగా వసంత పంచమి రోజున నిర్వహించే ఆలయ వార్షికోత్సవం వేడుకను ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసార్ల శ్రీనివాస చారి వేద మంత్రాలతో నిర్వహించిన పూజల్లో ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ దంపతులు, ఓసిపి 1 ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్ సంధ్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గని మేనేజర్ ఉదయ హరిజన్, రక్షణ అధికారి పేరాల శ్రీనివాస రావు శ్రీదేవి దంపతులు, పర్యావరణ అధికారి కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణలతోపాటు, ఆర్జీ 3 ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావు, గునిగంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

# వేసవికాలం తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

**-మిషన్ భగీరథ ఏఈ శివ ప్రసాద్**

జూలపల్లి,ప్రభాతవార్త:



రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఏఈ శివ ప్రసాద్ అన్నారు. జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో ఓఎచ్ఎస్ఆర్ నీటి ట్యాంకులను,చేతిపంపులను మంచినీటి బావులను పరిశీలించారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటిని అందించాలని అధికారులను సూచించారు.వారి వెంట ఎంపీఓ అనిల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ మహిమిన్,కరోబార్ మల్లేశం, మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ తాత్కలికంగా వాయిదా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యా కమిషన్‌చే రాష్ట్ర నూతన విద్యా పాలసీ రూపకల్పనపై ఈ నెల 4న నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

# వసంత పంచమి

గంగాధర.. ప్రభాత వార్త



మన హిందువులకు ఆరాధ్య దైవం అయినటువంటి సకల కళలకు, విద్యాధి దేవత అయిన సరస్వతీ దేవి జన్మదినమే శ్రీ పంచమి. అహింసకు అధిదేవత సరస్వతి. సరః అనగా కాంతి. కాంతి కలిగినది కనుక సరస్వతిగా పేర్కొంటారు. అజ్ఞానాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతులను విరజిమ్మేది సరస్వతి. శ్వేత పద్మాసనాసీనురాలై వీణ, పుస్తకము, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది.గాయత్రీ దేవి ఐదు రూపాలలో సరస్వతీ దేవి రూపం ఒకటి. యాజ్ఞవల్క్యుడు గురుశాపము వలన విద్యను కోల్పోవడంతో సూర్యదేవుని ఆరాధించగా, సూర్యభగవానుడు ఆతనికి సరస్వతీ ఉపాసనను ఉపదేశించాడు. యాజ్ఞవల్క్యుడు వసంత పంచమి రోజున సరస్వతీ అమ్మవారిని ఆరాధించి ఆమె కృప వలన స్మృతి శక్తిని సంపాదించి మహా విద్వాంసుడు అయ్యాడని పురాణాలు చెబుతున్నాయి. వాల్మీకి సరస్వతీదేవిని ఆరాధించి శ్రీమద్రామాయణం రచించాడు.వ్యాసుడు అమ్మవారి ఉపాసనతో వేద విభాగం చేసి, పురాణాలను ఆవిష్కరించి, మహాభారత, భాగవత బ్రహ్మసూత్రాది రచనలు చేసి భారతీయ సనాతన ధర్మ వ్యవస్థకు మూల పురుషునిగా నిలిచాడు. పోతన తన ఆంధ్ర మహాభాగవతంను సరస్వతీ దేవికి అంకితం చేశారు . మాఘ శుక్ల పంచమిని శ్రీ పంచమి, వసంత పంచమి మదన పంచమి అని అంటారు

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు


మల్యాల, ప్రభాతవార్త 2025



కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారని, వికసిత భారత్ లో భాగంగా భారత దేశ అభివృద్ధి రేటు పెంచేలా చేస్తున్న మోడీ ప్రభుత్వ నిర్ణయాలకు హర్షిస్తూ సోమవారం మల్యాల లో ప్రధాని మోది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి యాదవ్, నాయకులు ప్రసాద్, రమేష్, చక్రం, రాజశేఖర్, రాములు, రాజ్ కుమార్ నిలంర వి ఆనందం, మహేష్,రాజ్ కుమార్ సురేష్, మల్లేశం, శ్రీనివాస్ ,హర్షవర్ధన్, లక్ష్మీనారాయణ ,రమేష్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నూక పల్లి సరస్వతి ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం నూకపల్లిలోని ధ్యాన ,జ్ఞాన, విజ్ఞాన సరస్వతి ఆలయం లో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను చేపట్టేందుకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు తమ పిల్లలతో వచ్చారు, అంతేకాకుండా అమ్మవారికి మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో సరస్వతి హవనం తో పాటు విద్యార్థులకు విజయ కంకణ ధారణ మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు, పలువురు ప్రముఖులు ఆలయానికి వచ్చి సరస్వతి మాతను దర్శించుకున్నారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు..

పోటెత్తిన భక్తులు



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు ఈ మేరకు ఉదయం నుండి భక్తులు దర్శనానికి పోటెత్తారు ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక దర్శనాలు పూజలతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు భక్తులు తమ పిల్లలకు అక్షర శ్రీకారాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ఆలయ అర్చకులు దర్శనానికి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలను అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు

## జ్ఞాన సరస్వతి ఆలయానికి ఆవు వితరణ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి పట్టణానికి చెందిన తాళ్లపల్లి భూమయ్య లక్ష్మి తాళ్లపల్లి కనకయ్య పద్మ ఓంకార్ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు ప్రముఖ సినిమా పాటల రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కరుణ చత్రపతి శ్రీనివాస్ దంపతులు ఆవును వితరణగా అందజేశారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు వారి కుటుంబ సభ్యులకు సంకల్పం చెప్పి ఆశీర్వచనాలను అందజేశారు అమ్మవారి కరుణ కటాక్షాలు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని వారందరినీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గుర్రం ఆనంద రెడ్డి గుర్రం మల్లారెడ్డి సిరికొండ పరశురాములు గోమాత సేవకులు, కైరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్..

జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్



**రామడుగు :** ప్రభాతవార్త క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యసాధనకు అహర్నిశలు కృషిచేయాలని సూచించారు. విద్యార్థులు గురువులను గౌరవించే పద్ధతి విధిగా అలవర్చుకోవాలన్నారు. అనంతరం పది మంది విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్ అందజేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో మ్యాన్ కైండ్ ఫార్మా కంపనీ ప్రతినిధులు హరీష్, కళ్యాణ్, స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త కల్లెపెల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు.




## విద్యా సంస్థలలో వసంత పంచమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని పలు విద్యాసంస్థలలో వసంత పంచమి సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ మేరకు పట్టణం లోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో గీతా విద్యాలయంలో వినాధరి విద్యాలయంలో సెయింట్ మదర్ తెరిసా లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గీర్వాణి పాఠశాలలో ఎక్సలెంట్ పాఠశాలలో ఆకాశ పబ్లిక్ స్కూల్లో అక్షయ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేశారు కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ట్ర స్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కొనమల్ల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్ముడి కనకరాజు ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ కడారి రవికుమార్ కొండ గంగయ్య ఒడ్నాల లింగారావు స్వప్న తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి ఆలయంలో అక్షర విద్యార్థుల ప్రత్యేక పూజలు

రామడుగు ప్రభాతవార్త



మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈమెరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మునీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేసి పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని దీవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి చొప్పదండి పట్టణానికి చెందిన కళ్లెం మోహన్ రెడ్డి భారతి దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు 50 వేల 11 రూపాయలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామికి అందజేశారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలను అందజేసి వారు వారి కుటుంబ సభ్యులు ఆయురా రోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి కరుణ కటాక్షాలతో తులతూగాలని ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు తమ సహకారాన్ని అందించాలని కోరారు

# వేములవాడ వార్త

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలి

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు పంపిణీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు, ధరణి అమలులోకి వచ్చినప్పటి 2020 నుండి 2024 వరకు ప్రతి గ్రామాలలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం, ప్రభుత్వ భూములు (అసైన్డ్ భూములు) లావని పట్టా భూములు,స్వాతంత్ర్య సమరయోధుల భూములు, బంజరు భూములు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు కొందరు నాయకులు వారి పలుకుబడితో కబ్జా చేశారన్నారు,ఈ ప్రభుత్వ భూములను గుర్తించటానికి జిల్లాస్థాయిలో ఒక కమిటీ వేసి, కబ్జాలకు గురియిన ప్రభుత్వ భూములపై విచారణ జరిపించి వెంటనే ఆ ప్రభుత్వం భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి అనపర్తి సతీష్, ఉపాధ్యక్షులు హనుమయ్య చారి, నాయకులు చిలుక పెంటయ్య , నర్సయ్య,మట్కమం మల్లేశం, తిప్పని శ్రీనివాస్, మల్లేశం, బొరుగాయ ప్రసాద్, వేణు,గడ్డం పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:



వసంత పంచమిని పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక చిగుర్ల రియాన్సీ అనే విద్యార్థికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే మండలంలో మల్యాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల సంధ్య, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఎక్కిరాల స్వామి నియామకం

జూలపల్లి,ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ జూలపల్లి మండల అధ్యక్షునిగా నియమితులైన ఎక్కిరాల స్వామిని పెరిక శ్యామ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఈ నెల 07వ తేదీన జరిగే వేల గొంతులు,ల క్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ స్థాయి నుండి ప్రజలను సంఘటితం చేసి సభకు వెళ్లేలా చూడాలని,నియామకానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్లూరి అంజయ్య, చిలుక ఆనంద్,కొంకటి లక్ష్మణ్,కొంకటి సురేందర్,ఎక్కిరాల రాజు,రాకేష్, రంజిత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7న హైదరాబాద్ లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని పలు మిల్లుల్లో వారు పర్యటించారు. ఈ కార్యక్రమంలో కళామండలి డివిజన్ ఇంచార్జి తుంగ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు ఎర్ర శ్రీధర్, నాయకులు బొడ్డు సంజీవ్, ఎర్ర రాజ్ కుమార్, మొలుగు శ్రీనివాస్, ఎర్ర నాగరాజు, అనిల్, హమాలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్టిఐ చట్టంపై అవగాహన అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) పై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. మొదటి రోజైన సోమవారం జరిగిన శిక్షణ తరగతుల్లో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టపరచడానికి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడు సమాచార చట్టం హక్కు ద్వారా ఏమేమి సమాచారం పొందవచ్చో తెలుసుకోవడానికి, అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవకతవకలను సమాచార హక్కు ద్వారా ప్రశ్నించడానికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఈ హక్కులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ హక్కులను సాధించడానికి ప్రతి పౌరుడు విధిగా సమాచార హక్కు గురించి తప్పనిసరిగా నేర్చుకోవాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కంపెనీలో పనిచేసిన ఉద్యోగులు, అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన రావాల్సి న గ్రాట్యుటీ, పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, సెటిలింగ్ అలవెన్స్ తదితర చెల్లింపులపై సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన గృహ వసతి, ప్రమోషన్ పాలసీ బదిలీలు తదితర విషయాల్లో కూడా ప్రశ్నించే విస్తృత అధికారము ఈ సమాచార హక్కు చట్టానికి ఉందని తెలిపారు. ఈ విషయాలపై అవగాహన పెంచుకోవడానికి నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన ఉద్యోగులు, అధికారులు అదేవిధంగా మంచిర్యాల, రామగుండం, హైదరాబాద్ ప్రాంతాల నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం తరఫున ఆళవందార్ వేణుమాధవ్ రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన సత్యనారాయణ రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామాన్ని సందర్శించారు. తన సందర్శనలో అతను అనారోగ్యంతో ఉన్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంబాల సాంబయ్య ను పరామర్శించారు. సాంబయ్య ఆరోగ్యం గురించి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సత్యనారాయణ రావు భీంపల్లి గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకకు హాజరయ్యారు. అక్కడ అతను కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి

### మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ అభివృద్ధికి బిజెపి పార్టీ, కేంద్ర ప్రభుత్వం నయా పైస కేటాయించకపోవడం సిగ్గుచేటని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, బిజెపి పార్టీకి వ్యతిరేకంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం 11సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీతో పాటు అన్ని శాఖల మంత్రులను కలిసినప్పటికీ బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు, బిజెపి పార్టీ తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు నిధులు కేటాయించడం ఎన్నికల స్టంట్ అని గుర్తు చేశారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కక్షను విడనాడి తెలంగాణకు రావలసిన నిధులను కేటాయించాలన్నారు, లేనిచో బిజెపి పార్టీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నాయకులు ఈసరి శ్రీనివాస్, ఇందూరి మధు, ఏనుగుల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగనాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో భక్తులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మల్లన్న గుడికి భూమి పూజ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని మల్లన్న పల్లి గ్రామ శివారులో గల పురాతన కాలం నుండి గల టేకుల మల్లన్న రాతి విగ్రహ స్థానములో గుడి నిర్మాణానికి సోమవారం గ్రామస్థుల విరాళాలతో ముందుకు రాగా గ్రామస్థుల ఆధ్వర్యంలో పండితుడు ఫనేంద్రశర్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పోతరవెన రవీందర్, గడల శ్రీనివాస్, మండల కిష్టయ్యలు మాట్లాడుతూ మా తాతల కాలము నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున మా గ్రామంతో చుట్టూ ప్రక్కల గ్రామాలు గంగారం, బేతిగల్, ఘన్ముకుల, కొండపల్కల వాసులు మొక్కులు చెల్లించుకుంటారని వివరించారు. ప్రాముఖ్యత గల రాతి శిలా స్థానంలో విరాళలతో పూర్తి చేస్తామని తెలిపారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి కార్మికులకు అట్టడుగు వర్గ దళిత జాతులకు విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం ప్రజా సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కెవిపిఎస్ హమాలీ కార్మిక సంఘం సిఐటియు నాయకులు పేర్కొన్నారు. దేశం లోని ప్రజలు67 ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశంలోని రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా కూడా మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చెయ్యి చూపించి వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తి వేసే దిశగా అదేవిధంగా ఆహార భద్రత కు సంబంధించి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఎరువుల సబ్సిడీని కూడా బడ్జెట్లో తగ్గించారని సంవత్సరానికి 12 లక్షల రూపాయలకి ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య పేద వర్గాలకు ఒరిగేదేమీ లేదని కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర కార్మిక రైతుల కు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితుల అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్లేనని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్ కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య దళిత నాయకులు బూడిద తిరుపతి సిఐటియు నాయకులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## కాకతీయ హై స్కూల్లో
# ఘనంగా వసంత పంచమి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి మాత పూజ ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి అయిన సరస్వతి మాత కటాక్షం పిల్లల అందరి పైన ఉండాలి అని కోరుకుంటూ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

-చదువుల తల్లి ఆలయంలో అక్షరాభ్యాసం

మంథనిరూరల్ ప్రభాతవార్త:

చదువుల తల్లిగా పిలువబడే శ్రీ సరస్వతి దేవి ఆవిర్భావ దినోత్సవం పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం మంథని గోదావరి నది తీరంలో గల శ్రీ బాల సరస్వతి ఆలయంలోని అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సోమవారం అమ్మవారికి మామిడి పువ్వులు సమర్పించుకుంటే అమ్మవారి కృపా కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రాలలో చెప్పబడింది. చదువుల తల్లి పుట్టిన రోజు సందర్భంగా వందలాదిమంది భక్తులు తమ పిల్లలకు ఆలయంలో అక్షరాభ్యాసం తొలి పలుకులు రాయించారు. శ్రీ సరస్వతి దేవి అంటే అందరికీ ఇష్ట దైవం. సోమవారం నా వసంత ఋతువు ప్రారంభమవుతుంది. అలాగే ఈ తొమ్మిది రోజులు వసంత నవరాత్రులు జరుపుకుంటారు. ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ సరస్వతీ మాతను పూజిస్తే జీవితంలోని అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. సరస్వతి దేవి మనం చేసే మంచి పనులకు సంతృప్తి చెంది విద్యనిస్తుంది. సంవత్సర కాలంలో మూడు అత్యంత విశిష్టమైన తిథులకు అత్యంత ప్రాధాన్యత నెలకొంది. వాటిలో వసంత పంచమి, అక్షయ తృతీయ, ధన త్రయోదశి ఎంతో ప్రాధాన్యత కలిగినది. వసంత పంచమి రోజున రాజ శ్యామల యాగం చేస్తే అంతా మంచి జరుగుతుందని శాస్త్రాల్లో చెప్పబడింది. సమస్త



సృష్టిలో జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీ సరస్వతి అమ్మవారిని మాతంగి మాతగా కూడా పిలుస్తారు. మాతంగ మహాముని పుత్రిక అయిన సరస్వతి మాత కృపాకటాక్షం సిద్ధించాలంటే శ్రీ సరస్వతీ మాత ఆలయంలో అమ్మవారికి మామిడి పూత సమర్పిస్తే ఆమె ఎంతో సంతృప్తి చెందుతుందని పురాణాల్లో చెప్పబడింది.

# జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

రామగిరి ప్రభాతవార్త:




కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు సోమవారం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ తెలిపారు. ఐపికి పరీక్షల నిర్వహణ కోసం అన్ని ప్రయోగ శాలలతో పాటు గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ అన్ని పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంగన్వాడిలో అక్షరాభ్యాసం

రామగిరి ప్రభాతవార్త:



చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా లద్నాపూర్ లోని అంగన్వాడీ 1 టీచర్ తాటి స్వప్న ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, మూడు సంవత్సరాల పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసం ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్ , ఏఎన్ఎం సరళ. ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ కలిసిన ఎంఆర్ పీ స్ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యం లో ఎస్సీ వర్గీకరణ అమలు కై ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శన మరియు ర్యాలీ కార్యక్రమం సందర్భంగా జగిత్యాల ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పీ స్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం ,జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి కిషన్ , మండల అధ్యక్షులు దాసరి సతీష్ ,మాజీ ఎంపీపీ ధార రమేష్ ,మాజీ సర్పంచ్ బొల్లె గంగారం ,మాజీ ఎంపీటీసీ తలారి రాజేష్,బాపురపు నర్సయ్య ,బొల్లి శేఖర్ దివాకర్ ,అర్బన్ అధ్యక్షులు బాపురపు గంగన్న,సింగారపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా లక్ష్మి నృసింహ స్వామి స్థిర ప్రతిష్టా

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్టా, కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ గడ్డం గంగారెడ్డి సులోచన దంపతుల ఆధ్వర్యంలో, మాదిగ కుల సంఘ సభ్యుల,గ్రామస్తుల సహకారంతో నిర్మించిన శ్రీ లక్ష్మీనృసింహ స్వామి నూతన ఆలయంలో యంత్ర స్థాపన,విగ్రహ స్థిర ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య పురోహితులు మునోగోటి రవిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా.. ఉదయం గణపతి పూజ,పుణ్యాహావచనం,గర్తన్యాసా, శిలాన్యాసా, ధాతున్యాస, రత్నన్యాసా, బీజన్యాసములు,కళా న్యాసము,ప్రాణ ప్రతిష్ట, బలిహారణం నిర్వహించారు.తదనంతరం పూర్ణాహుతి, శాంతి కల్యాణం, ఆశీర్వచనం,తీర్థప్రసాద వితరణ చేపట్టారు.భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయగా చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని ప్రత్యేక పూజలు

# కృష్ణవేణిలో వసంత పంచమి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించు చుకుని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల, శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి

ఎండపల్లి,ప్రభాత వార్త:

ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయడానికి, ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన ఎంఆర్ పి ఎస్, గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోకెన పల్లి సతీష్ ,ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘువర్ధన్ ఉపాధ్యక్షులు,దీకొండ రాజేశం ప్రధాన కార్యదర్శి చెన్న హన్మయ్య అధికార ప్రతినిధి మంతెన మహేష్ కోశాధికారి కనుకుట్ల ప్రశాంత్ ప్రచార కార్యదర్శి చెన్న అంజి ముఖ్య సలహాదారు చెన్న సతీష్ గౌరవ అధ్యక్షులు మంతెన నర్సయ్య, దొనకొండ శంకర్ కార్యవర్గ సభ్యులు రాజేశం లక్ష్మణ్ సంతోష్ మహేష్ శంకర్,పవన్,



లచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంతెన లక్షణ్, బచ్చల స్వామి, జగదేవ్ పేట గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల శేఖర్, ప్రధాన కార్యదర్శి చెన్న శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మారుతీ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి ఆలయంతో పాటు మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవపట్నంలోని సరస్వతి దేవి ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యార్థులు,తల్లితండ్రులకు వసంత పంచమి విశిష్టత గురించి వివరించారు.మండల కేంద్రంలోని గౌతమ్ విద్యా మందిర్, రాఘవపట్నం లోని ప్రభుత్వ పాఠశాల, మండలంలోని విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపించారు. అనంతరం రాఘవపట్నం లోని పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆలయ కమిటీ సభ్యులు పరీక్ష ప్యాడ్స్,పెన్స్ అందించారు .ఈ కార్యక్రమాలలో గౌతం విద్యా మందిర్ కరస్పాండెంట్ ఎర్ర మల్లేశం, అంగన్వాడి సిడిపిఓ వీరలక్ష్మి, సూపర్వైజర్ జ్యోతి టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు రాఘవపట్నం లో ప్రధానోపాధ్యాయురాలు,అధ్యాపక బృందం, సరస్వతి దేవి ఆలయ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారత మహిళా ఖోఖో కోచ్ నరేష్ నాయక్‌కు ఘన సన్మానం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండల ధర్మపురి కేంద్రంలో సోమవారం సాయంత్రం ఖోఖో లో భారత మహిళా జట్టు ప్రపంచ కప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన కోచ్ ఇస్లావత్ నరేష్ నాయక్ ను అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి చెట్టు శ్రీనివాసు మాట్లాడుతూ, భారత మహిళా కోచ్ నరేష్ స్వగ్రామము మండలంలోని లంబడి తండా బి వచ్చిన సందర్భంగా, ఆయనను శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి, స్వీట్స్ పంచారు. అనంతరం ఈ కార్యక్రమంలో కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమోళి, రీజనల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, బొమ్మగాని సతీష్ గౌడ్, తిరుపతి నాయక్ తదితరుల పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా స్థానిక ఇసుక స్థలం వద్దకు తీసుకువచ్చి మండపంపై ఆసీనులను చేశారు. అనంతరం మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరిగి ఊరేగింపుగా స్వామివారిని ఆలయానికి తీసుకువెళ్లాగా, భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపులో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడలో జిల్లా కి చెందిన క్రీడాకారులు 3రజత మరియు 2కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు.. జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోవు రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజు, హామర్ త్రో 1 సిల్వర్ మెడల్ఏ ఆర్ కానిస్టేబుల్, టి.మల్లేశం, టేబుల్ టెన్నిస్,1 బ్రాంచ్ మేడల్ ..ఏఆర్ కానిస్టేబుల్ డి నరేందర్, వెయిట్ లిఫ్టింగ్ 1 సిల్వర్, పవర్ లిఫ్టింగ్1 బ్రింజు మోడల్. ఎ ఆర్ కానిస్టేబుల్ సాయి మాధవన్ , యోగా,1 సిల్వర్ మెడల్ఈ కార్యక్రమములో అదనపు ఎస్పి బీమ్ రావు, ఆర్ ఐ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ పాల్గొనరు

# ధర్మపురి వార్త

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

వెల్గటూర్,ప్రభాతవార్త :



మండల ప్రజల, అయ్యప్ప భక్తుల చిరకాల వాంఛ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి.కొద్ది రోజుల క్రితమే ధర్మపురి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్మణ్ కుమార్ స్థానికులు అయ్యప్ప భక్తులచే భూమి పూజ చేసిన విషయం విధితమే. దీనిలో భాగంగా వసంత పంచమని పురస్కరించుకొని సోమవారం రోజున ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు,వేదమంత్రాల మధ్య ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు.ఎన్నో ఏళ్ల కల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న మండల వాసులు,అయ్యప్ప భక్తులు ఆలయ నిర్మాణం ప్రారంభం కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం నిర్మాణం కావడం సంతోషంగా ఉందని నిర్మాణానికి కావలసిన తన వంతు సహాయాన్ని ఎల్లవేళలా అందిస్తానని అన్నారు.ఆలయ నిర్మాణానికి తన వంతుగా లక్షా పదహారు రూపాయలను(1,00,016/) ఆలయం నిర్వాహకులకు అందజేశారు.స్థానికులు ప్రముఖులు వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు,అయ్యప్ప భక్తులు గురు స్వాములు అందరి సహకారంతో గుడి నిర్మాణం చేపడతామని,అందరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు విన్నవించారు. కార్యక్రమంలో గురు స్వాములు,అయ్యప్ప భక్తులు,ప్రజలు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో ఈ నెల లో 13 వ తేది రోజున జరుగబోయే నల్ల పోచమ్మ ముత్యాల పోచమ్మ రాథోత్సవ పోస్టర్ల ను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆవిష్కరించారు. పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మసత్తి నరసయ్య అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంత కుమారి గార్లకు ప్రత్యేకంగా ఆహ్వానించారు ఈసందర్భ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పోచమ్మ ఆలయ అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, ఉపాధ్యక్షలు పరుమల శ్రీనివాస్, కార్యదర్శి కాశెట్టి రమేష్, నగునూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించినఎమ్మెల్యే

అశ్వాపురం,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల వెంకన్న ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అట్టి విషయం తెలుసుకొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం వారి స్వగృహానికి వెళ్లి వెంకన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్,కొండబత్తుల ఉపేంద్ర,యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

**- జిల్లా అశోక్ కుమార్**

**- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా సాయుధ బలగాల డీమొబిలైజేషన్ పరేడ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈరోజు జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పి బీమ్ రావు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ.... ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మోబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి



సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. ఈ డీమొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,వేణు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెద్దపల్లి ఆసుపత్రి, మైనారిటీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని, రంగంపల్లిలోని మైనారిటీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, నూతనంగా నిర్మించే ఆసుపత్రి భవనాన్ని, కూల్చివేతకు సిద్ధంగా ఉన్న మూడు వార్డులను, దయాలసిస్ జరుగుతున్న మిషనరీలను, స్కానింగ్ ఓపి రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆస్పత్ల్ ఓపి సర్వీలు బాగానే జరుగుతున్నాయని, ఇవి కాకుండా ఇంకా సర్వీలు పెరగాలని, కొత్తగా నిర్మించే ఆసుపత్రి బిల్డింగ్ పూర్తి అయ్యే లోపు ప్రస్తుతం ఉన్న వార్డులను తీసివేసే క్రమంలో వాటిని ఎక్కడికి మార్చాలో వాటిపై వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సాయంత్రం సమావేశం ఏర్పాటు చేయాలని, వాటిలో బిల్డింగ్కు సంబంధించిన వివరాలు, కూల్చి వేతకు సిద్ధంగా ఉన్న వార్డుల సంబంధిత సమాచారం తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రిలోని ఓపి ఛాంబర్ ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు ఆర్థో, ఆప్తల్, తదితర వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతులపై సానుకూలంగా స్పందించారు. విద్యార్థులతో చిట్ చాట్ చేశారు. ఎక్స్ గ్రేడ్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. 40 మంది విద్యార్థులు 9ప్లస్ జీపిఏ కంటే ఎక్కువ గ్రేడ్లను పొందాలని, అన్ని తరగతుల వసతి గృహాలను తనిఖీ చేశారు. మెడిసిన్ అండ్ స్టోర్స్ ఆఫ్ మెడిసిన్ గురించి అడిగి తెలుసుకున్నారు. స్టోర్ వస్తువులను కూడా తనిఖీ చేశారు. వంటగది సిబ్బందిని విచారించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిథిల భవనాలు కూల్చేది ఎన్నడు..

**- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిథిలావస్థలో ఉన్న మూడు భవనాలు..**

**-ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి..**

**వేములవాడ ప్రభాతవార్త:**





వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణలో వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు వాడిన భవనాలు శిథిలావస్థకు చేరడంతో కొత్త భవనాలు నిర్మించి అందులోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అయితే శిథిలావస్థకు చేరుకున్న భవనాలను అలాగే ఉంచడంతో పందులకు ఆవాసంగా మారింది. అదే కార్యాలయావరణలో వాకింగ్ ట్రాక్ పై ఉదయం సాయంత్రం వేళల్లో వందలాదిమంది వాకింగ్ చేస్తుంటారు. వాటి పక్కనుండే నడవడానికి వాకర్స్ జంకుతున్నారు. పాత ఇల్లు భవనాలు గుర్తించి కూల్చేయకుండా అధికారులు మీన వేషాలు లెక్కిస్తున్నారు. ప్రజా భద్రత దృష్ట్యా పాత భవనాలను కూల్చే అధికారం ఉన్న వాటిపై దృష్టి సారించడం లేదు. పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో కంపు కొడుతోంది. బయట నుండి చెత్త తీసుకొచ్చి అందులోనే వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రజలు సంబంధించిన శిథిలావస్థలో ఉన్న ఇండ్లను నోటీసులు కూల్చేస్తున్న అధికారులు ప్రభుత్వ భవనాలను కూల్చడంలో జాబ్ ఎందుకు జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు భవనాలను తొలగిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. గత కొద్ది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న భవనాలను కూల్చితే వాకింగ్ ట్రాక్ మరింత పెద్దదిగా అయ్యే అవకాశం ఉంది. గతంలో వాకర్స్ అప్పటి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. 2024 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్ దృష్టి సారించి భవనాలను తొలగించి ఆహ్లాదాన్ని పంచే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వాకర్స్ కోరుతున్నారు.

# వైన్ షాప్లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని పలు వైన్సులపై మున్సిపల్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైన్స్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధం సక్రమంగా లేకపోవడం పట్ల వారు వైన్స్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర వైన్స్, మందాకిని వైన్స్ యజమానులకు 5వేల రూపాయలను జరిమానగా విధించారు. మరోసారి పారిశుధ్యం సక్రమంగా లేకపోతే షాపులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కే. సమ్మయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వార్డు అధికారులు ఆర్. బాలగంగాధర్ తిలక్, సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ పి. వినయ్, సానిటరీ జవాన్లు ఆర్. సుధీర్, ఎ. రమేష్, పి. అనిల్ కుమార్, టి. కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాప్లలో
# ప్రయాణికులకు సౌకర్యాలు కరువు

**- ఇబ్బందులు పడుతున్న వృద్దులు,మహిళలు**

గొల్లపల్లి , ప్రభాతవార్త :





నిత్యం ప్రజా రవాణా చేసే ఆర్టిసి ఆదాయంపై ఉన్న శ్రద్ధ బస్సులు నిలిపే చోట ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపించడం లేదని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల ధర్మారం రహదారిపై ఉన్న గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని పలు గ్రామాలలో ని బస్టాప్ లలో బస్సు షెల్టర్లు లేకపోగా కనీసం కూర్చుండటానికి బెంచీలు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు శ్రీరాములపల్లె, గొల్లపెల్లి నల్లగుట్ట, చిల్వాకోడూర్, ఇబ్రాజ్ పల్లి, బొంకూర్, చిల్వాకోడూర్ ఎక్స్ రోడ్ తో పాటు కొన్ని గ్రామాలలో బస్సులు నిలిపే చోట బస్సు షెల్టర్లు లేకపోవడంతో సాధారణ రోజుల తోపాటు వేసవి కాలంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి చూస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి సౌకర్యం కూడా లేకపోవడంతో గంటల తరబడి బస్సు నిలిపే చోట వేచి చూడాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు ముఖ్యంగా వృద్దులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్, శౌచాలయం ఉన్న శుభ్రత కరువుమండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గరలో బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన కొంత స్థలం లో ప్రయాణ ప్రాంగణం మరియు శౌచాలయం నిర్మించారు శౌచాలయంలో శుభ్రత లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రం లో గల ఆఫీసులకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు అందులోకి వెళ్లడానికి జంకుతున్నారు శౌచాలయం పక్కనే సెప్టిక్ ట్యాంక్ నిర్మించి దానిపైన మూత వేయకపోవడంతో మూగ జీవాలు అటువైపు వెళ్లి అందులో పడే అవకాశం ఉందని శౌచాలయాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు, గ్రామ పంచాయతీ అధికారులకు తెలిపిన మా బాధ్యత కాదంటూ తప్పించుకోవడం తప్ప శౌచాలయ పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకోవడం లేదని ప్రయాణికులు, ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు గుర్తించి ప్రయాణికులకు కనీస సౌకర్యాలు అందించాలని కోరుతున్నారు.

# అఘోరిని అడ్డుకున్న పోలీసులు

**- రాజన్న ఆలయంలో దర్గానను కూల్చేందుకు వేములవాడకు బయలు దేరిన అఘోరీ**

**- జిల్లెల్ల వద్ద అడ్డుకున్న పోలీసులు**

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పురాతన కాలం నుంచి దర్గా ఉంది. ఇటీవల వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన మహిళా అఘోరి దర్గాను చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ త్వరలోనే కూల్చివేస్తానని మాట్లాడింది. ఈ మధ్య సోషల్ మీడియాలో ఫిబ్రవరి 3వ తేదీ రోజున వేములవాడ రాజన్న ఆలయంలో దర్గాను కూల్చుతానని కరాకండిగా చెప్పారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వేములవాడకు వచ్చే అన్ని రహదారుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి బయలు దేరిన ఎట్టకేలకు జిల్లెల్ల వద్ద గుర్తించి అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు అఘోరికి పోలీసులకు మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అఘోరి కొద్ది రోజుల నుంచి దర్గాను కూల్చుతానని చెప్పిన ఆమె ప్రయత్నాన్ని పోలీసులు విఫలం చేశారు.

